నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
గురువారం 17-4-2025
పేజీలు: 17

## చైతన్య కాలేజీలో విద్యార్థి ఆత్మహత్య



**మధురవాడ, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** మారికవలస ఓజోన్ వాలీ లో ఉన్న శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం మైనర్ బాలుడు ఉరి వేసుకుని బుధవారం మృతి చెందాడు. కళాశాల హాస్టల్ గదిలో ఉరి వేసుకుని మృతి చెందాడు. తీడ వేదాంత కార్తికేయ వయసు16 చీపురుపల్లి స్వగ్రామం. ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. కూర్మన్నపాలెంలో నివాసం ఉంటున్నారు. మృత దేహం ప్రస్తుతం గాయత్రి ఆసుపత్రిలో ఉన్నదని తెలిపారు. కళాశాల యాజమాన్యం అసోసియేట్ డీన్ వీర్రాజు మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో ఏడుస్తూ కనిపించాడని తోటి విద్యార్థులు తెలిపారన్నారు. బుధవారం ఉదయం టిఫిన్ తినేందుకు వచ్చాడని అన్నారు. కార్తికేయ తల్లితండ్రుల వద్ద వీడి ఉండటం ఇష్టం లేక హాస్టల్ (తరువాయి 2వ పేజీలో)

## సాధారణ భక్తులకే ప్రాధాన్యత

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**విశాఖపట్నం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** ఏప్రిల్ 30వ తేదీన జరిగే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవ వేడుకలో సాధారణ భక్తుల దర్శనాలకే తొలి ప్రాధాన్యం ఇస్తామని, దానికి తగ్గట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపడుతోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చిన్నపాటి తప్పిదం కూడా జరగకుండా సమష్టి కృషి చేసి వేడుకను విజయవంతం చేసేందుకు సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. సింహాచలం పాతగోశాల వద్ద నూతనంగా నిర్మించిన దేవాదాయ కల్యాణ మండపం సముదాయంలో బుధవారం చందనోత్సవ ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో సహచర మంత్రులతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం సంబంధిత వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. చందనోత్సవం రోజు తెల్లవారు ఝాము 3.00 గంటల నుంచే దర్శనాలు ప్రారంభమవుతాయని దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి ప్రకటించారు. 1.00 గంటకు సుప్రభాత సేవతో పూజా క్రతువులు మొదలవుతాయని, 3.00 గంటలకు ఆలయ వ్యవస్థాప ధర్మకర్త తొలి దర్శనం (తరువాయి 2వ పేజీలో)



## అక్రమ ప్రణాళికలు

# అనధికార లేఅవుట్లు

- అక్రమ ప్రణాళికలు.. అనధికార లేఅవుట్లు
- వీఎంఆర్‌డీఏ పరిధిలో 184 అక్రమ లేఅవుట్లు గుర్తింపు
- ఇప్పటికే ఈ లేఅవుట్లలో సగానికి పైగా పూర్తయిన విక్రయాలు
- ఆలస్యంగా కళ్లు తెరిచిన వీఎంఆర్‌డీఏ అధికారులు
- వాటన్నింటి రిజిస్ట్రేషన్లు నిలిపివేత

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

ఒకటి కాదు.. రెండు కాదు.. వీఎంఆర్‌డీఏ పరిధిలో ఏకంగా 184 అనధికార లేఅవుట్లు ఉన్నాయి. అవన్నీ ఇపుడు గుర్తించినవి కాదు. చాలా కాలం క్రితమే ప్లానింగ్ విభాగం అధికారులు గుర్తించినప్పటికీ.. ప్రణాళిక ప్రకారం ఆలస్యంగా వాటి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఆ విషయం తెలియక అనేక మంది ఉమ్మడి విశాఖ, విజయనగరం జిల్లాలో ఉన్న అక్రమ లేఅవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేశారు. మెట్రోపాలిటన్ కమిషనర్‌గా కె.ఎస్.విశ్వనాథన్ బాధ్యతలు చేపట్టిన తరువాత వాటిపై దృష్టి సారించారు. ఈ అనధికార లేఅవుట్లకు చెక్ పెట్టాలని నిర్ణయించారు. కొద్ది నెలల క్రితం మళ్లీ రీ సర్వే నిర్వహించి మరికొన్ని అనధికార లేఅవుట్లను గుర్తించి వాటన్నింటి జాబితాను సిద్ధం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు వారిని వెబ్‌సైట్‌లో పెట్టారు. వాటి రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఇప్పటికే ఆ లేఅవుట్లలో కొనుగోలు చేసిన వారు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి.

### అంతా 'ప్రణాళిక' ప్రకారమే..

వీఎంఆర్‌డీఏ ప్లానింగ్ విభాగంలో అంతా 'ప్రణాళిక' ప్రకారం వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. ముఖ్యంగా అనధికార లేఅవుట్ల విషయంలో వారి వ్యవహార శైలి ఇపుడు వివాదాస్పదమవుతోంది. అయిదేళ్ల క్రితమే అనధికార లేఅవుట్లను గుర్తించి రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీనిపై అప్పట్లోనే అధికారులు ప్రత్యేక సర్వే నిర్వహించారు. అక్రమంగా వెలసిన లేఅవుట్లను గుర్తించారు. అయితే వాటిని ఇప్పటి వరకు (తరువాయి 2వ పేజీలో)

### ఇందులో ప్లాట్లు కొనుగోలు చేయవద్దు



అనధికార లేఅవుట్లలో ప్లాట్లు, స్థలాలు కొనుగోలు చేయడం చట్ట విరుద్ధం. ఈ ప్లాట్ల క్రయ విక్రయాలు నిలిపివేశాం. ఇందులో ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయరు. వీటిల్లో రోడ్లు, విద్యుత్, నీరు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించరు. అనధికారికంగా లేఅవుట్లు వేసి అమ్మకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటాం.

**- కె.ఎస్.విశ్వనాథన్,** మెట్రోపాలిటన్ కమిషనర్

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ: మంత్రి అనగాని



**విశాఖపట్నం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారానికై ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, భవిష్యత్తులో ఇటువంటి భూ వివాదాలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. విశాఖపట్టణం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రీ సర్వే పై గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని, ఆ గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. గ్రామ సభలలో వచ్చిన వినతులు, రీ ఓపెన్ కాకుండా పరిష్కరించాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ లో వచ్చే దరఖాస్తులలో అధికంగా ఆర్ఓఆర్, రీ సర్వే, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, 22 ఏవ నుండి తొలగింపులు, ఇండ్ల స్థలాల మంజూరకై దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి రీఓపెన్ కాకుండా పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్. మంత్రికి వివరించారు. అదేవిధంగా రెవెన్యూ శాఖ మంత్రి వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని మంత్రికి వివరించారు.విశాఖ లో 22ఏ లో ఇల్లు ఎక్కువగా ఉన్నాయని వినతులు వస్తున్నాయని, ప్రత్యేకంగా వీటిపై దృష్టి పెట్టి పరిష్కరనికి కృషి చేస్తామని మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, రెవిన్యూ డివిజనల్ అధికారులు శ్రీలేఖ, సంగీత్ మహదూర్, మండల రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలపై అంకిత భావంతో

## అధికారులు పనిచేయాలి

### జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లేపల్లి సుభద్ర



**విశాఖపట్నం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేయాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జల్లేపల్లి సుభద్ర ఉమ్మడి విశాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, పంచాయతీరాజ్ పనులు, రూరల్ వాటర్ సప్లై, ఇరిగేషన్, రోడ్లు మరియు భవనాల శాఖ, తదితర అంశాలపై చర్చ జరిగింది. (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## అనధికార లేఅవుట్లు

ప్రకటించలేదు. స్థల యజమానులు, డెవలపర్లపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ వ్యవహారంలో ప్రత్యేక 'ప్లానింగ్'తో వారితో చేతులు కలిపారన్న ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా వాటిపై ఇప్పటి వరకు చూసీ చూడనట్లు వదిలేశార న్న వాదనలు వినిపిస్తున్నాయి. అక్రమ లేవుట్లు అన్న విషయం తెలియని కొంత మంది వాటిల్లో ప్లాట్లను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్లు కూడా చేయించుకున్నారు.

**విశాఖలో ఆ మూడు మండలాల్లోనే..**

విశాఖ నగరంలో మూడు మండలాల్లో అనధికార లేఅవుట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం మండలాల్లో 20 లేఅవుట్లలో 78.688 ఎకరాల్లో ప్లాట్లను విభజించారు. ఆనందపురంలో దబ్బంద, కుసులువాడ, గొట్టిపల్లి, పెద్దిపాలెం, వేములవలస, కొలవానిపాలెం, కనమం, పెద్దిపాలెంలలోను, భీమిలిలో బోడమెట్టపాలెం, తాళ్లవలస, మజ్జివలసలోను, పద్మనాభంలో ఏడు ప్రాంతాల్లో ఈ అక్రమ అవుట్లు ఉన్నాయి. వీఎంఆర్డీఏ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ప్లాట్లుగా విభజించి గజం రూ.15 వేలు నుంచి రూ.22 వేలు వరకు విక్రయిస్తున్నారు.

**భారీగా ఉమ్మడి విశాఖ, విజయనగరం జిల్లాల్లో**

ఉమ్మడి విశాఖ, విజయనగరం జిల్లాల్లో భారీగా అనధికార లేఅవుట్లు ఉన్నాయి. ఇందులో అనకాపల్లి జిల్లాలో కశింకోట మండలం బయ్యవరం గ్రామంలో సర్వే నెంబర్ 195/2లో 403 ఎకరాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా లేఅవుట్‌ను సిద్ధం చేయడం విశేషం. అలాగే అదే జిల్లాలో సబ్బవరం మండలం ఆరిపాకలో 121/2లో 189.5 ఎకరాల్లో అనధికారికంగా లేఅవుట్ వేశారు. ఒక్క సబ్బవరం మండలంలోనే 42 అక్రమ అవుట్లు ఉండడం గమనార్హం. అదే విధంగా పెందుర్తి, చోడవరం, నాతవరం, పాయకరావుపేట, ఎస్.రాయవరం, రాంబిల్లి, పరవాడ, నక్కపల్లి, మునగపాక, అచ్యుతాపురం, కశింకోట మండలాల్లో కూడా ఈ అవుట్లు ఉన్నాయి. వీటితో పాటు విజయనగరం జిల్లాలో భోగాపురంలో 47 ఎకరాల్లోను, కొత్తవలస, పూసపాటిరేగ, ఎస్.కోట, బొండపల్లె, గంట్యాడ, జామి, లక్కవరపుకోట, వేపాడ, విజయనగరం మండలాల్లో కూడా అనేక చోట్ల అనుమతులు లేకుండా లేఅవుట్లు సిద్ధం చేశారు.

**రిజిస్ట్రేషన్లు నిలిపివేత..**

ఈ అనధికార లేఅవుట్లపై మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ సీరియస్ అయ్యారు. ఇప్పటి వరకు వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని తీవ్రంగా పరిగణించారు. వెంటనే వాటి వివరాలను ప్రకటించాలని ఆదేశించారు. వీఎంఆర్డీఏ వెబ్‌సైట్‌లో సైతం పొందుపరిచారు. అలాగే స్థల యజమానులు, డెవలపర్లపై చర్యలకు సిద్ధమవుతున్నారు. ఈ లేఅవుట్లలో రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. అలాగే పంచాయతీ కార్యదర్శుల ద్వారా లేఅవుట్లు వేసి డెవలపర్లకు నోటీసులు జారీ చేస్తున్నారు.

**15కు పైగావా ఎకరాల్లో వేసిన అనధికార లేఅవుట్లు**

| మండలం | గ్రామం | విస్తీర్ణం |
|---|---|---|
| కశింకోట | బయ్యవరం | 403 |
| సబ్బవరం | ఆరిపాక | 189.5 |
| వేపాడ | వేపాడ | 70.86 |
| విజయనగరం | కన్నపాక అయ్యన్నపేట | 62.20 |
| భోగాపురం | భోగాపురం వెస్ట్ | 47 |
| కొత్తవలస | ఉత్తరపల్లె | 35.91 |
| బొండపల్లె | కానిమెరక | 31.36 |
| గంట్యాడ | రామవరం | 27.04 |
| పాయకరావుపేట | పాయకరావుపేట | 27 |
| కొత్తవలస | చీపురువలస | 19.83 |
| సబ్బవరం | బాటజంగాలపాలెం | 18.91 |
| సబ్బవరం | సబ్బవరం | 17.79 |
| కొత్తవలస | చింతలపాలెం | 17.74 |
| వేపాడ | వేపాడ | 16.92 |
| జామి | లక్ష్మీపురం | 16.9 |
| పరవాడ | పెదముషిడివాడ | 16.8 |
| విజయనగరం | కన్నపాక అయ్యన్నపేట | 15.81 |

## చైతన్య కాలేజీలో విద్యార్థి ఆత్మహత్య

ఉండేందుకు చాలా ఇబ్బందిగా ఉండటం గమనించి తల్లి తండ్రులకు తెలిపాము. బుధవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో అర్ధంతరంగా హాస్టల్ గదిలోకి వెళ్లి ఉరి వేసుకుని మృతి చెందటం గమనించాము అని అన్నారు. కార్తికేయ 13వ తేదీన జాయిన్ అయ్యారు అని తెలిపారు. మిగతా వివరాలు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు .

## సాధారణ భక్తులకే ప్రాధాన్యత

ప్రారంభమవుతుందన్నారు. 3.30 నుంచి 4.00 గంటల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి పట్టువస్త్రాలు సమర్పిస్తారని, అనంతరం తితిదే వారు పట్టువస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. 4.15 నుంచి 4.30 గంటల లోపు మొదటి స్లాట్ వీఐపీ దర్శనాలు మొదలవుతాయని వివరించారు. 4.00 గంటల నుంచి రూ.1,000 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి దర్శనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. వీఐపీ టిక్కెట్లు 2500 వరకు మాత్రమే ఇస్తున్నామని, ప్రొటోకాల్ దర్శనాల్లో భాగంగా ఒక పాస్ పై సంబంధిత కుటుంబ సభ్యులను ఆరుగురి వరకు అనుమతిస్తామని స్పష్టం చేశారు. రూ.1500 టిక్కెట్ కొనుగోలు చేసిన భక్తులు భోగమండపం నుంచి స్వామి వారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. అంతరాలయ దర్శనాలు ఉండబోవని స్పష్టం చేశారు. సంప్రదాయం ప్రకారం 29వ తేదీ సాయంత్రం 6.00 గంటలకు సాధారణ దర్శనాలు నిలిపివేస్తామని, చందనోత్సవం రోజు తెల్లవారు ఝాము 1.00 గంట నుంచి ఇతర ప్రక్రియలు, దర్శనాలు మొదలవుతాయని మంత్రి వివరించారు. 30వ తేదీ ఉదయం 3.00 నుంచి రాత్రి 7.00 గంటల వరకు దర్శనాలు ఉంటాయని, 7.00 గంటల సమయం కంటే ముందుగా క్యూలైన్లలో ఉన్నవారికి ఎంత టైమ్ అయినా దర్శనాలు చేయిస్తామని తెలిపారు. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేశామని మంత్రి వివరించారు. చందనోత్సవం రోజు దర్శనాలకు వచ్చే భక్తులకు ఉచిత అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదం అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎక్కడికక్కడ తాగునీరు, మజ్జిగ, బిస్కెట్లు ఏర్పాట్లు చేయాలని, చిన్న పిల్లలకు పాలు సమకూర్చాలని సూచించినట్లు చెప్పారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో సంతృప్తికర స్థాయిలో దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దేవాదాయ, రెవెన్యూ, హోం శాఖ అధికారులు శ్రద్ధ వహించి వేడుకలను విజయవంతం చేసేందుకు కంకణం కట్టుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చందనోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించేందుకు ప్రతిష్ఠాత్మకంగా భావించిందని, ఆ మేరకు చర్యలు తీసుకుందని, అందులో భాగంగానే మంత్రుల బృందాన్ని పంపించిందని గుర్తు చేశారు. అనుభవం కలిగిన అధికారులను నియమిస్తామని చెప్పారు. ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ సాధనలో చందనోత్సవం కీలకఘట్టం కానుందని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని, హైందవ ధర్మాన్ని కాపాడుతూ దేవాలయాల పరిధిలో జరిగే అన్ని వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి సతీసమేతంగా విచ్చేయనున్నారని దేవాదాయ శాఖ మంత్రి చెప్పారు. అధికారిక సమాచారం అందిన తర్వాత అందరికీ తెలియపరుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చందనోత్సవానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో ఇలాంటి ఘటనలే ఉదాహరణగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు.

**పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నాం : జిల్లా కలెక్టర్**

సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ చందనోత్సవానికి పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. నాలుగు రకాల క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని, ఎక్కడికక్కడ హోల్డింగ్ పాయింట్లు పెడుతున్నామని, ఎండ వేడిమి తగలకుండా షామియానాలు వేస్తున్నామని, రోడ్డుపై వైట్ పెయింట్ వేయిస్తున్నామని చెప్పారు. టిక్కెట్ల విషయంలో గందరగోళం లేకుండా బార్ కోడ్, హోలో గ్రామ్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సాధారణ భక్తులను తరలించేందుకు 45 ఆర్టీసీ బస్సులను, మరొక 40 మినీ బస్సులు, ఇన్నోవా కార్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అనుకోని రీతిలో వాహనాలు నిలిచిపోయినట్లయితే వాటిని తరలించేందుకు 5 క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అవసరమైనన్ని పార్కింగ్ ప్రదేశాలను గుర్తించామని, అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం 382 టాయిలెట్లను, 326 తాగునీటి పాయింట్లను, 14 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని, వివిధ చోట్ల 10 అంబులెన్సులను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. 320 సీసీ కెమెరాలను అమర్చామని, 70 సేవా సంఘాల ద్వారా భక్తులకు సేవలందించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేశ్ బాబు, వెలగపూడి రామకృష్ణ బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి వినయ్ చంద్, కమిషనర్ చంద్రమోహన్, పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, సింహాచలం ఆలయ ఈవో సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొని విలువైన సూచనలు చేశారు.

## అధికారులు పనిచేయాలి

ఈ సందర్భముగా జెడ్పీ ఛైర్పర్సన్ జల్లేపల్లి సుభద్ర మాట్లాడుతూ జిల్లా పరిషత్ కు సంబంధించి చేపడుతున్న అభివృద్ధి పనుల విషయమై సూచనలు సలహాలు, సభ్యుల నుండి కోరారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగిన అనంతరం చేపడుతున్న తక్షణ సహాయ కార్యక్రమాల కంటే ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చేపడుతున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ముందుగా అనకాపల్లి జిల్లా, కోటవురట్ల మండలం కైలాసపట్నం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద ఘటనలో మృతి చెందిన ఎనిమిది మంది కార్మికుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో మౌనం పాటించారు. అదే విధంగా వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మా కంపెనీలలో మరియు ఇతర ప్రమాదాలలో ప్రమాదవశాత్తు మరణించిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఒకే రకమైన ఎక్స్ గ్రేషియాను అందించేలా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. అందుకు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం తీర్మానించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో అరకు పార్లమెంటు సభ్యులు గుమ్మా తనూజారాణి, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏ ఎస్ ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేష్ బాబు, రేగం మత్స్యలింగం, కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి. వి. జి. కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ భానుమూర్తి

**మెంటాడ, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్:** మెంటాడ పంచాయితీలో రెండు పూటలా జరుగుతున్న ఉపాధి హామీ పనులు ను మెంటాడ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి భానుమూర్తి మెంటాడ దిగు నాడు బంద చెరువులో పరిశీలించారు. ఉపాధి వేతనదారులు పని చేస్తున్న పనితీరును పరిశీలించారు. అనంతరం మస్తరు వెరిఫికేషన్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వేతనదారులు కు గిట్టుబాటు వేతనాలు అందేలా ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్ రమణ మోటివే వేషన్ చేయాలని సూచించారు. ముందుస్తు కొలతలు ఇచ్చి వేతన దారులతో కొలతలు సరిపడే పని చేయించే బాధ్యతను ఫీల్డ్ అసిస్టెంట్ సువ్వాడ గౌరు నాయుడు



తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరమణ ఫీల్డ్ అసిస్టెంట్ సువ్వాడ గౌరి నాయుడు పాల్గొన్నారు.

## అగ్ని నివారణా పద్ధతులు పాటించి అగ్ని ప్రమాదాలు నివారణకు కృషి చేయాలి

**రామభద్రపురం, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్:** అగ్ని నివారణా పద్ధతులు పాటించి అగ్ని ప్రమాదాలు నిరోధించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని బాడంగి అగ్నిమాపక అధికారి ఈ. రావ సూర్యారావు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని సాయినగర్లో ఉన్న అపార్ట్మెంట్వసులకు ఈ అగ్ని ప్రమాదాలపై సూచనలు, సలహాలు అందించారు. ఇంటిలోని చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాకాయలు, ఇతర మండే పదార్థాలు అందుబాటులో ఉంచవద్దని అన్నారు. అలాగే చెడిపోయిన గ్యాస్ ట్యూబులను వెంటనే మార్చాలని, ఎల్పీజీ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వు నిలుపుదల




చేయాలని, మండుతున్న స్టవ్ వద్ద కిరోసిన్ పోయరాదని, వంటగదిలో కిరోసిన్, డీజిల్, పెట్రోల్, అదనపు సిలెండర్లు ఉంచరాదని, దీనిపై మహిళలు అవగాహన కల్పించుకోవాలన్నారు. కాల్చిన సిగరెట్లు, బీడీలు పారవేసేముందు ఆర్పివేయాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో ఐఎస్ఐ మార్కు కలిగిన వైరింగ్ పరికరాలు మాత్రమే ఉపయోగించాలని సూచించారు.






## విద్యార్థులకు ఎన్ సి సి ప్రోత్సాహ సర్టిఫికెట్స్ అందజేత

గొలుగొండ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్

గొలుగొండ మండలం, లో ఏ.ఎల్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి ఏఎస్ఐ ఆళ్ల నూకరాజు ఎంతో కాలంగా పాఠశాల విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన ఎన్.సి.సి ట్రైనింగ్ ఇస్తున్నారు. వారు 26/01/2025 రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన పీరియడ్ కి గాను విద్యార్థులకు పాఠశాల తరపున ప్రోత్సాహ సర్టిఫికెట్స్ ను ముఖ్యఅతిథి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వై.తారకేశ్వరరావు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి సీనియర్ ఉపాధ్యాయులు లోచల రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు టీ.వీ రమణ, ఆంగ్ల ఉపాధ్యాయులు ఎం దేవుడుబాబు మరియు పోలీస్ సిబ్బందితో సర్టిఫికెట్లు అందించడం జరిగినది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆటల పట్ల ఆసక్తి దేశం పట్ల గౌరవం కలిగి ఉండాలని వీటి ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని యువత ప్రక్కదారి పట్టకుండా ఉండాలని తెలియపరిచారు. అలాగే ఉపాధ్యాయులు ఎల్.రమేష్, యమ్.దేవుడు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ అసాంఘిక సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియ పరిచారు అలాగే ఈ తర్ఫీదును అందించిన ఏఎస్ఐ నూకరాజును గారిని అందరూ అభినందించారు.

## మెరుగైన సేవల కోసం ఒకే గూటిలోకి బ్యాంకులు



అరకులోయ,ఏప్రిల్ 16,మేజర్ న్యూస్:ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు బ్యాంకులు ఒకే గూటిలోకి రానున్నయని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) అరకులోయ బ్రాంచ్ మేనేజర్ వి. రాజేంద్రప్రసాద్ తెలిపారు. స్థానిక ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకులో తనను కలిసిన విలేకరులతో ఆయన కొద్దిసేపు బుధవారం మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా బ్యాంకులను ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు నాబార్డ్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యలు తీసుకున్నాయన్నారు.ఖాతాదారులకు బ్యాంకులను అందుబాటులోకి ఉంచడమే కాకుండా వారికి నిరంతరం మెరుగైన సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఇప్పటివరకు గుర్తించిన కొన్ని బ్యాంకులను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ)లో విలీనం చేయాలని ఆర్.బి.ఐ, నాబార్డ్ సంయుక్తంగా నిర్ణయం తీసుకున్నాయని ఆయన చెప్పారు.ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో కడప, చిత్తూరు,గుంటూరు కేంద్రంగా ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు,సప్తగిరి గ్రామీణ బ్యాంకు, చైతన్య గోదావరి రాష్ట్రాల విభజన నేపథ్యంలో ఖాతాదారుల సౌకర్యార్థం నాబార్డు,ఆర్.బి.ఐ. ఈ మహోత్తర నిర్ణయాన్ని తీసుకున్నాయన్నారు. కార్మికుల దినోత్సవం (మే డే) రోజు నుంచి ఈవిలీన ప్రక్రియ అమలులోకి వస్తుందని ఆయన చెప్పారు.అమరావతి కేంద్రంగా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ) పేరులో మార్పు జరిగిందని ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు బదులుగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా నామకరణం చేసి ప్రకటించినట్టు ఆయన చెప్పారు.మరో రెండు వారాల తర్వాత మేడే నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా గుర్తింపు పొంది పిలువబడుతుందని ఆయన తెలిపారు.2009వ సంవత్సరానికి మునుపు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకును ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అని పిలిచేవారని ఏపీజీవీబీ అరకులోయ బ్రాంచ్ మేనేజర్ వి.రాజేంద్రప్రసాద్ గుర్తు చేశారు.

## బాధ్యత గిరిజనుడికి పరిహారం చెల్లించాలి.

డుంబ్రిగుడ, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్:- మండలంలోని పోతంగి పంచాయితీ పెదపాడు గ్రామంలో మంగళవారం పిడుగు పాటుకు గురై కొర్ర మారుతీ రావు అనే గిరిజనుడికి చెందిన దుక్కి పశువుల బాదిత గిరిజనుడికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి సూర్యనా రాయణ డిమాండ్ చేశారు. బుధ వారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులు దుక్కి పశువుల మీద ఆధారపడి వ్యవసా యం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని , అటువంటి దుక్కి పశువులు ప్రకృతి వైపరీత్యాల కారణంగా మంగళవారం కురిసిన ఈదురుగాలుల పిడుగుల వర్షానికి మృతి చెందడంతో వారు ఆర్థికంగా నష్టపోయారని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం స్పందించే అడ్డుకో వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో భాగ్య గిరిజనుడు తదితరులు పాల్గొన్నారు

**కురిడిలో మాట్లాడుతున్న ఆర్టీసీ రిజియన్ చైర్మన్ బొన్నుదొర,**



డుంబ్రిగుడ,ఏప్రిల్16, మేజర్ న్యూస్:- గ్రామ కమిటీలు పార్టీ పురోగతికి తోడ్పాటునిస్తాయని ఆర్టీస్ రిజియన్ చైర్మన్ డౌన్నుదొర అన్నారు. మండలంలోని కురిడి పంచాయతీ కేంద్రంలో తెదేపా గ్రామ, బూత్ కమిటీల సంస్థగత ఎన్నికలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు ఆధ్వర్యాన నిర్వహించారు. కురిడి జరిగిన కమిటీ ఎన్నికల్లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. పార్టీ అధికారంలో వచ్చి ఏడాదికాక మునుపే గిరిజన గ్రామాల అభివృద్ధి కంకణం కట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు గిరిజన ప్రాంత ప్రజలు అంటే గౌరవం ఉంద న్నారు. శాశ్వత రహదారులతోపాటు మౌలిక సౌకర్యాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనతో గిరిజన గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింద న్నారు. నాయకత్వంలో భాగస్వాములుగా నిలుద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## గుడ్డిప ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

**సూర్య కథనానికి స్పందన**

రావికమతం ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ : మండలంలో గుడ్డిప గ్రామంలో ప్రభుత్వ భూమిలో రెవెన్యూ సిబ్బంది బుధవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. సర్వేనెంబర్ 44,45 లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని ఎంపీటీసీ జి సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిబ్రవరి 15న తాసిల్దార్ బి. వెంకటరమణ ఆధ్వర్యంలో రెవె న్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వేనెంబర్ 44 లో 14.45 ఎకరాలు, 45 లో 3.92 ఎకరాలు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని నిర్ధారించారు. తదుపరి చర్యలు తీసుకోవడంలో రెవెన్యూ సిబ్బంది మీనమేషాలు లెక్కిస్తున్నారని అధికార పార్టీకి చెందిన నేతలు ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజుకు ఫిర్యాదు చేశారు.




ఈ విషయమై ఏప్రిల్ 5న ప్రభుత్వ భూమి ఆక్రమించిన భూస్వామిపై చర్యలకు జాప్యం ఎలా? శీర్షికన కథనం ప్రచురితమైంది . దీనికి స్పందించిన రెవెన్యూ అధికారులు గుడ్డిప రెవెన్యూ సర్వేనెంబర్ 44, 45 లో ఆక్రమణకు గురైన భూమిలో ఇ ప్రభుత్వానికి చెందినది ఆక్రమించిన వారు శిక్షారోహలు అన్న బోర్డును ఏర్పాటు చేశారు.

## ప్రకృతి వ్యవసాయానికి కొట్నాబిల్లి గ్రామం ఎంపిక



రావికమతం ఏప్రిల్ 16 మేజర్ న్యూస్: మండలంలో కొట్నాబెల్లి గ్రామాన్ని ప్రకృతి వ్యవసాయ గ్రామంగా జిల్లా కలెక్టర్ ఎంపిక చేశారని మండల వ్యవసాయ శాఖ అధికారిని డి. రూప తెలిపారు. బుధవారం కొట్నాబిల్లి సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో గ్రామంలో సాగు చేసే అన్ని రకాల పంటలు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలోనే పండించాలని చెప్పారు. ప్రకృతి నుంచి సహజ సిద్ధంగా లభించిన కషాయాలు, గోమూత్రం, పేడ ఉపయోగించి తయారుచేసిన ఎరువులు క్రిమిసంహారక మందులు మాత్రమే సాగులో ఉపయోగించాలన్నారు. వీటి తయారీ పై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు శిక్షణ ఇస్తారని వివరించారు. ఎట్టి పరిస్థితులను రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు ఉపయోగించరాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వెలుగు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి జనసేనలో చేరికలు



మునగపాక ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ మండలంలో అరబుపాలెం, నారాయుడుపాలెం గ్రామాలనుంచి వైసీపీ నుంచి సుమారు వంద మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు, వీరందరికీ జనసేన పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు యువత ఆకర్షితులై జనసేన పార్టీలో జాయిన్ అవుతున్నారని అన్నారు, జనసేన పార్టీ మండల కోశాధికారి ఎల్లపు సంతోష్ కుమార్ మాట్లాడుతూ మండలాన్ని,నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకువెళ్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చేపడుతున్న మంచి కార్యక్రమాలకు యువత ఆకర్షితులై జనసేనలో అధికంగా చేరుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు టెక్కలి పరుశురాం, కార్యదర్శి కాళ్ల చంద్రమోహన్, ఎల్లపు సంతోష్ కుమార్,కొయ్య ప్రభాస్ శ్రీను, దాసరి గోపాలకృష్ణ, రాజు, మొల్లి సంతోష్,పాల్గొన్నారు

## విద్యారంగంపై యూటీఎఫ్ వినతి

డుంబ్రిగుడ, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:-విద్య సంస్క్రణాల్లో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు వల్ల విద్యా రంగంలో నష్టా లను అరికట్టు టకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డుంబ్రి గుడ మండల సర్పంచ్ ల ఫొ రం అధ్యక్షుడు, కంబ్రుం పంచా యితీ సర్పంచ్ కిముడు హరికు స్థానిక మండల యుటీఎఫ్ అధ్యక్షుడు యస్ బాలకృష్ణ వినతి [illegible] అందజేశారు. ఇటీవల గ్రామ పంచాయతీలో విద్యార్థుల సంఖ్య 60 కు మించి ఉంటే పాఠశాలను మోడల్ ప్రైమరీ స్కూల్ గా ఏర్పాటు చేసి తరగతికి ఒక టీచర్ కేటాయిస్తామని ఉత్తర్వులు పేర్కొన్నారు.

**టెండరు నోటీసు**

తేది: 19.04.2025న దొండపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ షెడ్యూల్లో నుదహరించిన పనుల నిర్వహణకు గాను 2025-2026 సం.ర.నకు షీల్డ్ టెండర్స్ ఉదయము 10 గంటలకు తీసుకొనబడి అదే రోజు మధ్యాహ్నం 12 గం.లకు టెండర్స్ తెరువబడును. టెండరుదారుడు షెడ్యూల్కి ఎదురుగా చూపబడిన ధరావత్తు పంచాయతీ కార్యాలయములో చెల్లించి రశీదు జతపర్చవలెను.

| క్రమ సంఖ్య | వివరములు | సం. | ధరావత్తు | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1. | పారిశుధ్య పనుల నిర్వహణ | 2025-2026 | రూ.500/-లు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు |
| 2. | మంచినీటి సరఫరా మరియు పైపు లైన్ రిపేర్స్ | 2025-2026 | రూ.500/-లు | పై మాదిరి |
| 3. | వీధి దీపములను వెలిగించుట | 2025-2026 | రూ.500/-లు | పై మాదిరి |

గమనిక: 1. టెండర్ యందు పాల్గొనే పాటదారులు గ్రామ పంచాయతీకి ఎటువంటి బకాయిలున్న యెడల టెండర్లో పాల్గొనుటకు అనర్హులు 2. టెండర్ వాయిదా వేయుటకు మరియు అనుమతించుటకు గ్రామ పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు 3. అనుభవము వున్నా వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సం/- **పి. పోలిరెడ్డి,** పంచాయతీ కార్యదర్శి, దొండపూడి

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



**బాడంగి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** అగ్ని ప్రమాదాలకు తోవ లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపకాధికారి రామ సూర్యారావు అన్నారు బుధవారం ఆయన ఆధ్వర్యంలో రామభద్రపురం మండల కేంద్రంలోని శ్రీ సాయి దుర్గ నిలయం అపార్ట్మెంట్స్ తదితర ప్రాంతాల్లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు అగ్ని ప్రమాదాలు నివారణ పై అవగాహన కల్పించారు వంటగ్యాసు, ఎలక్ట్రికల్ ప్రమాదాలు నివారణపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆయన అవగాహన కల్పించి అందరికీ కరపత్రాలను పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆ గ్రామ ప్రజలు అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కోర్సులకే డిమాండ్



**నెల్లిమర్ల, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** రానున్న కాలంలో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కోర్సులకు డిమాండ్ ఉంటుందని గాయత్రి విద్యా పరిషత్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సంజయ్ కె. దర్వేకర్ చెప్పారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో బుధవారం రోబోతాన్ 2కె25 నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రాజెక్టుల మూల్యాంకనం చేసి బాగున్నాయని కితాబునిచ్చారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమానికి అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్వీఎస్కె దీపక్ కుమార్ కన్వీనర్ గా వ్యవహరించారు. డీన్ డాక్టర్ సన్నీ దయాల్, ప్రొఫెసర్ పీఎస్వీ రమణారావు, ప్రొఫెసర్ శ్రీనివాసరావు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## నవధాన్యాలు సాగుతో అధిక పంట దిగుబడి



**బాడంగి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** రైతులంతా ప్రకృతి వ్యవసాయం లో బాగంగా నవధాన్యాలు వేయడం వలన భూమి సారవంతం అవుతుందని తద్వారా ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడి వస్తుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ అన్నారు బుధవారం వీర సాగరం గ్రామం లో గ్రామ సర్పంచ్ వేణుగోపాల్, ఎంపిటిసి దాలమ్మ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై గ్రామ సభను, ర్యాలీను నిర్వహించారు ఈ సందర్భంగా వారు పి ఎం డి ఎస్ నవధాన్యాలు వేయడం వలన భూసారం పెరుగుతుంది, వానపాముల అభివృద్ధి చెందుతుంది, భూమికి కార్బన్ శాతం పెరుగుతుంద నీ రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వారి తో పాటుగా ఎల్ వన్ రమణ గ్రామ పెద్దలు, రైతులు, వి ఏ ఓ, పి. సతీష్ ఐ సి ఆర్ పి లు టి రామలక్ష్మి హైమ, సుభద్ర, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో సంపూర్ణ ఆరోగ్యం



**బాడంగి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని గ్రామ సర్పంచ్ బేతనపల్లి కిరణ్ కుమారి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ రమణ అన్నారు బుధవారం గొల్లాది గ్రామం లో పి ఎం డి ఎస్ నవధాన్యాలు సాగుపై గ్రామంలో గ్రామ సభ ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవధాన్యాలు వేయడం వలన భూసారం పెరుగుతుంది, వానపాముల అభివృద్ధి చెందుతుంది, భూమికి కార్బన్ శాతం పెరుగుతుంద నీ వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారి తో పాటుగా గ్రామ పంచాయితీ కార్యదర్శి జె. శేఖర్ రావు,గ్రామ పెద్దలు, రైతులు, వి ఏ ఓ, పి. సతీష్ అంగన్వాడి కార్యకర్తలు, ఎఫ్ ఎస్ చైతన్య హైమ, ఉష, భారతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## జగన్నాథపురం లో విలేజ్ పార్క్ స్థల పరిశీలన



**బొబ్బిలి, ఏప్రిల్ 16: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలంలోని జగన్నాథపురం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయనున్న విలేజ్ పార్క్ కోసం స్థలాన్ని ఎంపిక చేసేందుకు స్థానిక ప్రతినిధులు మరియు అధికారులు బుధవారం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణు గోపాలనాయుడు, సర్పంచ్ బొద్దల పద్మ సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు రౌతు తిరుపతిరావు, వీఆర్వో సత్యనారాయణ, మండల ఉపాధి హామీ అధికారులు, ఏపీవో రాజు, జెఈ కళ్యాణ్ చక్రవర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.పరిశీలన అనంతరం విలేజ్ పార్క్ నిర్మాణానికి ఈ స్థలం అనుకూలమని స్పష్టం చేశారు. సంబంధిత ప్రపోజల్స్ ప్రభుత్వానికి ఇప్పటికే పంపినట్లు తెలియజేసారు. త్వరలో శాసనసభ్యులు బేబీనాయన ద్వారా అనుమతి లభించి, పనులు ప్రారంభమవుతాయని ఏపీవో, జెఈలు హామీ ఇచ్చారు.




## తల్లీ, బిడ్డా ఆరోగ్యం ఉండాలి: కలెక్టర్ అంబేద్కర్

**విజయనగరం బ్యూరో, ఏప్రెల్ 16, మేజర్ న్యూస్ :** పోషకాహారాన్ని అందించడం, అవసరమైన మందులను సరఫరా చేయడం, సంపూర్ణ అవగాహన కల్పించడం ద్వారా తల్లీబిడ్డా ఆరోగ్యంగా ఉండాలన్నది మనందరి ధ్యేయం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. దీనికోసం వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. 7వ పౌష్టికాహార పక్షోత్సవాల్లో (పోషణ్ పక్వాడా) భాగంగా స్త్రీశిశు సంక్షేమశాఖ, వైద్యారోగ్య శాఖ, విద్యాశాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల సమన్వయ సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, బాలబాలకల ఆరోగ్యంపై అన్ని శాఖలూ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. వారికి చక్కని పోషకాహారాన్ని అందించడంతోపాటు, వ్యాధి నిరోదక టీకాలను సకాలంలో వేయడం, తల్లులకు ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం తదితర చర్యలను చేపట్టాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న సుమారు 69,000 మంది చిన్నారుల్లో, బరువు తక్కువగా ఉన్నవారు దాదాపు 4వేల మంది ఉన్నారని, వీరికి పౌష్టికాహారాన్ని అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే జిల్లాలో సుమారు 7,000 మంది మరుగుజ్జు పిల్లలు ఉన్నారని, ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ సంఖ్య చాలా ఎక్కువని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణాలను అన్వేషించి, అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వ శాఖలపై ఉందని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో చిన్నవయసులోనే గర్భం దాలుస్తున్నవారి సంఖ్య ఎక్కువగా ఉందని, దీనిని




నివారించడానికి బాలికలకు, తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 8 నుంచి 22 వరకు పౌష్టికాహార పక్షోత్సవాలను నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. గర్భస్త దశ నుంచి బిడ్డకు 2 సంవత్సరాల వయసు వరకు సుమారు 1000 రోజుల సంరక్షణ అత్యంత కీలకమని చెప్పారు. అలాగే లబ్దిదారులు తమంతట తామే పోషణ్ ట్రాకర్‌లో తమ పేర్లను నమోదు చేసుకొనేవిధంగా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఐసిడిఎస్ పిడి రూక్సానా బేగం, డిఈఓ మాణిక్యం నాయుడు, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ జీవనరాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత తదితరులు మాట్లాడారు. పక్షోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గర్భిణులకు శీమంతం చేశారు. సమావేశంలో ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎంఈఓలు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేపల కంచేరులో భూకంపంపై మాక్ డ్రిల్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 16 , మేజర్ న్యూస్ :** విపత్తుల నిర్వహణ లో భాగంగా బుధవారం భోగాపురం మండలం చేపల కంచేరు ఎం.పి.యూ.పి పాఠశాల వద్ద భూకంపం పై మాక్ డ్రిల్ నిర్వహించారు. భూకంపం సంభవించునపుడు భవనాల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి ఏ విధంగా కార్యక్రమాలు చేపడతారనే అంశాలను ప్రదర్శించారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ ఆధ్వర్యం లో ఆర్.ఐ చంద్ర శేఖర్ నేతృత్వం లో పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. భూకంపం వచ్చినందున ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ భూకంపాల్లో చిక్కుకున్న వారిని రక్షించడం, క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి, అత్యవసర వాహనాల్లో ఆసుపత్రికి తరలించడం వంటి కార్యక్రమాలను ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. అలాగే భూకంపం సంభవించునపుడు అగ్ని ప్రమాదాలు జరిగితే ఏ విధంగా ప్రజలు తమను తాము రక్షించుకోవాలో కూడా మాక్ డ్రిల్ చేసి చూపించారు. ప్రకృతి వైపరిత్యాలు జరుగునపుడు ప్రాణ నష్టం, ధన నష్టం జరగకుండా ఎలా చర్యలు చేపడతామనే అంశాల పై 17 శాఖలకు చెందిన అధికారులు వారి శాఖాపరమైన ప్రణాళికలు వివరించారు. అనంతరం బీచ్ వద్ద సముద్రం లో కొట్టుకుపోతున్న వారిని రక్షించడం, తుఫాన్లు , వరదలు సంభవించినపుడు ప్రజలు ఎలా అప్రమతంగా ఉండాలనే అంశాలను అవగాహన కలిగించారు. అగ్నిమాపక శాఖ ద్వారా గ్యాస్ సిలెండర్ లీక్ అయినపుడు, వంట గదిలో అగ్ని ప్రమాదాలు జరిగినపుడు ఎలా అదుపు చేయాలో వివరించారు. మేడ పై చిక్కుకున్నవారిని రోప్ సహాయం తో ఎలా రక్షించాలో చేసి చూపించారు. ఈ మాక్ డ్రిల్ లో ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందం, అగ్నిమాపక శాఖలు విపత్తుల సమయం లో వారు వినియోగించే ఎక్విప్మెంట్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విపత్తుల నిర్వహణ శాఖ డి.పి.ఎం రాజేశ్వరి, జిల్లా అగ్నిమాపక అధికారి రాం ప్రకాష్, తహసిల్దార్ సురేష్, విపత్తుల శాఖ పర్యవేక్షకులు రామకృష్ణ, పశు సంవర్ధక శాఖ, మత్స్య, ఆరోగ్య, పౌర సరఫరాలు, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతి రాజ్, ఆర్. అండ్ బి , ఐ.సి.డి.ఎస్, విద్యుత్ , ఇరిగేషన్, ఆర్.డబ్లు.ఎస్ తదితర శాఖలకు చెందిన అధికారులు ,చేపల కంచేరు సర్పంచ్ నరసింగరావు, గ్రామ ప్రజలు , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

**సాధ్యమైనంత త్వరగా పరిష్కారం: ఎమ్మెల్యే శంకర్**



శ్రీకాకుళం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:

నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు 80 అడుగుల రోడ్డులోని టీడీపీ కార్యాలయానికి చేరుకుని యువనేతకు తమ సమస్యలు బుధవారం విన్నవించుకుంటున్నారు. ఉదయం 7 గంటల సమయానికి దాదాపు వంద మంది వినతి పత్రాలతో ఇంటి వద్ద నుండి బారులు తీరుతున్నారు. నియోజకవర్గ ప్రజలను తమ కుటుంబ సభ్యులు గా భావించే ఎమ్మెల్యే శంకర్ ప్రతి ఒక్కరి సమస్యను చిత్తశుద్ధితో వింటూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యల పై యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న కష్టాలు తీర్చాలని విజ్ఞప్తి చేశారు. అంగన్ వాడీలు, ఉపాధ్యాయులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత దృష్టికి తీసుకువచ్చారు. జీతాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు, ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగుల నుంచి వినతులు అందాయి. విద్య, వైద్య ఖర్చులకు సాయం అందించాలని పలువురు కోరారు. వైసీపీ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని తమ భూములను బలవంతంగా లాక్కున్నారని, తమకు న్యాయం చేయాలని యువనేతకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. అందరి సమస్యలను ఓపిగ్గా విన్న ఎమ్మెల్యే సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతామని భరోసా ఇవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# బీచ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించాలి

**నిర్వహణ ఏర్పాట్లు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



శ్రీకాకుళం/ సోంపేట, ఏప్రిల్ 16 , మేజర్ న్యూస్: ఈనెల 19,20 తేదీల్లో బారువలో బీచ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి బుధవారం సోంపేట మండలం బారువ హరిత బీచ్ రిసార్ట్ లో బీచ్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్లు పై సమీక్షించారు. ముందుగా సంబంధిత అధికారులతో కలసి బీచ్ పరిసరాలు పరిశీలించి చేపట్టవలసిన ఏర్పాట్లపై జిల్లా పర్యటక శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం హరిత బీచ్ రిసార్ట్ లో సంబంధిత అధికారులతో మాట్లాడుతూ 19వ తేదీన ప్రారంభం కానున్న బీచ్ ఫెస్టివల్ కు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొంటారని తెలిపారు. ఆరోజు ఉదయం 5.30 గం:లకు తాబేళ్లను సముద్రంలోకి విడిచిపెట్టి కార్యక్రమం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. బీచ్ ఫెస్టివల్ తో పాటు స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బీచ్ క్లినింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సోంపేట మండలంలో పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి చెందిందని కలెక్టర్ అన్నారు. ఎత్తయిన ఇసుక దిబ్బలు ఎటు చూసినా పచ్చదనంతో ఆహ్లాదంగా కనిపించే కొబ్బరి తోటలు ఆధ్యాత్మికతను నింపే ప్రాముఖ్యత కలిగిన పురాతన ఆలయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే లైట్ హౌస్ , రిసార్ట్స్ నిలుస్తాయ న్నారు. బీచ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించాలని ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు రాకుండా కార్యక్రమాన్ని విజయ వంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులని ఆదేశించారు. కార్యక్రమంలో నిర్వహించే క్రీడల పట్ల ప్రజల్లో ఆసక్తిని పెంపొందించేలా ప్రణాళికా బద్దంగా కార్యక్రమాన్ని రూపొందించాలన్నారు. ముఖ్యంగా ఈ బీచ్ ఫెస్టివల్‌లో క్రీడలు విజయవంత మవ్వాలంటే విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ముందుగానే రోజుకొక కార్యక్రమాన్ని చేపట్టి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. దానికి సంబంధించి డిజిటల్, సోషల్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలను వినియోగించుకోవాలని సూచించారు. పలాస ఆర్డీవో ఆధ్వర్యంలో నిర్వహించ కాశీబుగ్గ డీఎస్పీ ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని, జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని పేర్కొన్నారు. మత్స్యశాఖ అధికారి లైఫ్ గార్డ్ బోటులు ఏర్పాటు చేయాలన్నారు.

# శ్రీకాకుళంలో మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

**972 ఖాళీలకు అవకాశం 20 కంపెనీలు హాజరు**




శ్రీకాకుళం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను శ్రీకాకుళం నియోజకవర్గ శాసన సభ్యులు గోండు శంకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్, ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోండు శంకర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీ ఫార్మసీ వరకు విద్యార్హత కలిగి, 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఈ జాబ్ మేళా మేలైన అవకాశమని తెలిపారు. ఏప్రిల్ 27, ఆదివారం ఉదయం 9 గంటల నుండి ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం నిర్వహించనున్న ఈ జాబ్ మేళాలో సుమారు 20 ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని, మొత్తం 972 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలను తప్పనిసరిగా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని, రిఫరెన్స్ నంబర్‌తో పాటు రెజ్యూమే, ఆధార్ కార్డు, విద్యార్హతల ఒరిజినల్స్, జెరాక్స్ ప్రతులు, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో కలిపి కార్యక్రమానికి హాజరుకావాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన నంబర్లు: 9550967353, 9704960160, 7095731303

# ప్రజలకు చేరువలో కూటమి ప్రభుత్వం

**-అర్హత ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా**
**-ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్**



ఆమదాలవలస, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్

ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు నియోజక వర్గం నుంచి వచ్చి వారి సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. సమస్య ఏదైనా తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల నుండి ఈ కార్యక్రమానికి విశేష స్పందన కనిపించింది. అర్జీలు అందుకున్న ఎమ్మెల్యే రవికుమార్ వివిధ శాఖల అధికారులకు ఫోన్ ద్వారా సమస్యను వివరించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అర్జీ ను అర్హతను బట్టి నిర్ణీత సమయంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు సంపతి రావు మురళి, టిడిపి నాయకులు మొదలవలస రమేష్, కూన సత్యనారాయణ, బివి రమణమూర్తి, కిల్లి సిద్ధార్థ, నందివాడ గోవిందరావు, వండాన ఉదయ్ కుమార్, నేతింటి జ్యోతిశ్వరరావు, గొండు రమణమూర్తి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

**- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**
**- విద్యార్థులకు ల్యాప్‌టేప్‌లు అందజేత**



శ్రీకాకుళం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని 80 ఫీట్ రోడ్ జిల్లా పార్టీ కార్యాలయంలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను బుధవారం ఎమ్మెల్యే శంకర్ అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదవి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు. అన్నింటిలోనూ విద్య ఎంతో గొప్పదని, విద్యను నిర్లక్ష్యం చేస్తే జీవితం అంధకారమవుతుందని సూచించారు. విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానిని సాధించే దిశగా కృషి చేయాలని చెప్పారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. కూటమి హయాంలో రాష్ట్రం విద్యా హబ్‌గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వి ద్యార్థులు బాగా చదివి తమ తల్లితండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



సరుబుజ్జిలి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్సరుబుజ్జిలి మండల కేంద్రంలో ఉపాధి రోడ్ల పనులకు బుధవారం కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్డు నిర్మాణానికి 2.75 లక్షల రూపా యలు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పాటు పశువులు నీళ్ల తాగటానికి దాహార్తి కుండీల ఏర్పాటు ప నులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ నిధు లు మం జూరుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ కు గ్రామ స్తులు ధన్య వాదములు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు సంక్షేమం తో పాటు అభి వృద్ధిని అందించడం జరు గుతుందన్నారు. గ్రా మాల్లో సిసి రోడ్ల పనులు వేగవంతంగా చేపడు తున్నట్లు తెలియజేశారు. గ్రామాల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు యండ రామారావు, బి. శ్రీనివాసరావు, సిహెచ్ అప్పారావు, ఆర్.శ్రీరాములు, చంద్రరావు పాల్గొన్నారు.

# కత్తివరంలో అడ్మిషన్ డ్రైవ్



కంచిలి ఏప్రిల్ 16 ( మేజర్ న్యూస్)

కంచిలి మండల లో బుధవారం కత్తి వరం గ్రామంలో కత్తి వరం ప్రభుత్వ పాఠశాల న్యూ అడ్మిషన్స్ డ్రైవ్ లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మాధవి బెహరా గారి ఆధ్వర్యంలో కంచిలి మండలం విద్యాశాఖ అధికారి శ్రీ శివరామ్ ప్రసాద్ గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేట్ పాఠశాలలకు వెళున్న పదిమంది విద్యార్థులను మోటివేట్ చేసి కత్తివారం పాఠశాలలో జాయిన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,%జ=మీ% ఢిల్లీరావు ,చైర్మన్, అంగన్వాడీ టీచర్ పాల్గొనడం జరిగినది .

# రాజకీయ కక్షలను విడనాడాలి



పార్వతీపురం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షలను ప్రతీకార చర్యలను విడనాడాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బత్తిన మోహన్ రావు, జిల్లా ఓబీసీ చైర్మన్ వంగల దాలి నాయుడు, సాలూరు ఇన్చార్జ్ గేదెల రామకృష్ణ, ఓ బి సి నియోజకవర్గం ఇంచార్జ్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, మామిడి చంద్ర కుమార్ తదితరులు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చార్జ్ షీట్ ను నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షంపై ప్రతి కార చర్యను మానుకోవాలన్నారు. అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. దేశం కోసం ఆస్తులను ప్రాణాలను ధారపోసిన చరిత్ర రాహుల్ గాంధీ కుటుంబానిది అన్నారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను జప్తు చేయటం సరికాదన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఈడీ చార్జ్ షీట్ ను తక్షణమే తొలగించాలన్నారు. లేదంటే దేశ వ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటుతాయన్నారు. కేసులతో, చార్జ్ షీట్ లతో గాంధీ కుటుంబాన్ని బెదిరించలేరన్నారు. కూటమిపాలకులు పాలనపై దృష్టి సారించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని, రాహుల్ గాంధీ దేశ అధినేత కానున్నారన్నారు. అది తెలిసే ప్రతిపక్షం పై బురదజల్లే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అధికారం గాంధీ కుటుంబానికి కొత్త కాదన్నారు. దీనిలో భాగంగానే ఆస్తులు బదలాయింపు జరగకుండానే మనీలాండరింగ్ కేసు నమోదు చేయటం హాస్యాస్పదమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. డిఆర్ఓ కే. హేమలతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈడి చర్యలను పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని దేశ ప్రజలు, ముఖ్యంగా యువత కోరుకుంటున్నారన్నారు. అన్యాయంగా అక్రమంగా ఈడి కేసులు వేసిందని ఆరోపించారు. బిజెపి కుటిల ప్రయత్నాన్ని విరమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి



గరుగుబిల్లి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్: గ్రామపంచాయతీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయడం జరుగుతోందని మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచా యతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడు అన్నారు.మండల పరిధి లోని పెద్దూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు ఆధ్వ ర్యంలో బుధవారం గ్రామసభను నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామ సభలో పాల్గొన్న ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రభు త్వం మంజూరు చేస్తున్న నిధులతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంద న్నారు.అందరి ఆమోదముతో గ్రామాభి వృద్ధికి అవసరమైన ప్రణా ళికలను తయారు చేయడం జరుగు తుందని పేర్కొన్నారు.గ్రామ పంచా యతీలో సమస్యలను పూర్తిస్థాయి లో పరిష్కరించేందుకు కృషి చేయ డం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో పూర్తి స్థాయి లో పారిశుధ్యం మెరుగు పరిచేందు కు అవసరమైన చర్యలు చేపట్టామ న్నారు.ప్రజలు త్రాగునీటికి ఇబ్బందు లకు గురికాకుండా ఉండేలా మంచి నీటి బోరుబావులను పూర్తిస్థాయిలో మెరుగుపరిచామని ఉప సర్పంచ్ ఎల్లమునాయుడు వెల్లడించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు ఇటీవల నిర్వహించిన క్రాష్ ప్రోగ్రాములో మంచినీటి బోరు బావులను మెరుగు పరచడం జరిగిందన్నారు.ఈసమావే శంలో గరుగుబిల్లి పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు బొబ్బిలి వెంకట దామోద రరావు,మర్రాపు శ్రీనువాసరావు, గొంగాడ తిరుపతిరావు,బొబ్బిలి పెదబాబు,సచివాలయం సిబ్బంది ఒట్టికోళ్ళ లక్ష్మి, అంగన్వాడి వర్కర్లు గుణవతి, ఈశ్వరమ్మ, తది తరులు పాల్గొన్నారు.

## 676 క్వార్టర్ బాటిళ్ల మద్యం, 79 లీటర్ల నాటుసారా ధ్వంసం



రామభద్రపురం, ఏప్రిల్ 16 మేజరు న్యూస్: మండల కేంద్రంలో బుధవారం పోలీసు స్టేషన్ ఆవరణలో 676 క్వార్టర్ల మద్యం బాటిళ్లు, 79 లీటర్ల నాటుసారా ధ్వంసం చేశారు. జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏఎస్.దొర ఆధ్వర్యంలో వీటిని ఒక గొయ్యి తీసి ఆ గోతిలో పారబోశారు. గత కొన్ని సంవత్సరాలుగా స్టేషన్లో నిల్వ ఉన్న ఈ మద్యంబాటిళ్లను, నాట సారాను పారబోశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు, ఏఎస్ఐ అప్పారావులు పాల్గొన్నారు.

### బెల్టు షాపుల్లో మద్యం అమ్మితే కఠిన చర్యలు

బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు చేపట్టినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏఎస్.దొర హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆయన విలేఖర్లతో మాట్లాడారు. మార్చి నెలలో 490 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామని, 173 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. అలాగే జిల్లాలో నాటుసారా నిర్మూలనకు ఇప్పటికే అనేక చర్యలు చేపడుతున్నామని, జిల్లా వ్యాప్తంగా దాడులు చేస్తున్నామని తెలిపారు. నవోదయం పథకం ద్వారా నాటుసారాపై ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నామని తెలిపారు. నాటుసారా తయారు చేసినా, విక్రయించినా కేసులు నమోదు చేస్తున్నామన్నారు. జిల్లాలో 169 మద్యంషాపులు ఉన్నాయని, షాపుల ద్వారా బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తే కేసులు నమోదు చేయ డంతోపాటు లైసెన్సులు రద్దు చేస్తామన్నారు.

## అయోధ్య రామమందిరానికి పంపనున్న బొబ్బిలి వీణను పరిశీలించిన ఎమ్మెల్యే బేబీనాయన



బొబ్బిలి, ఏప్రిల్ 16: మేజర్ న్యూస్: బొబ్బిలి వీణ భారతదేశంలో కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందింది. బొబ్బిలి పేరు చెప్పగానే మొదటగా గుర్తుకొచ్చేది బొబ్బిలి యుద్ధం. ఆ తర్వాత గుర్తుకొచ్చేది బొబ్బిలి వీణ. అయోధ్యలో ఉన్న రామాలయానికి మన బొబ్బిలి వీణను బహుకరించాలని ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సంకల్పించారు. అనంతరం బుధవారం ఉదయం గొల్లపల్లిలో ఉన్న వీణల కేంద్రాన్ని సందర్శించి, వీణ తయారీని పరిశీలించారు. రాబోవు అమ్మవారి పండుగలోపు ఈ వీణను తయారు చేసి ఎమ్మెల్యే కి అందజేస్తామని తయారీదారులు తెలిపగా, అతిత్వరలో ఆ వీణను అయోధ్య పంపించే ఏర్పాటు చేస్తానను ఎమ్మెల్యే బేబినాయన చెప్పారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి



బాడంగి ఏప్రిల్ 16 మేజర్ న్యూస్: మండలంలోని 25 పంచాయతీలోనూ వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు బుధవారం ఆయన ఆధ్వర్యంలోపంచాయితీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహౌస్ హోల్డ్ జియో టాగింగ్ పూర్తిగా కంప్లీట్ చేయాలి మిస్సింగ్ సిటిజెన్ డేటా పూర్తి చేయాలి చిల్డ్రన్ విథౌట్ ఆధార్ పూర్తి చేయాలని 100% హౌస్ టాక్స్ కలెక్షన్ చేసి బ్యాంక్ కి జమచేయాలని,ప్రతి గ్రామ పంచాయతీ లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని క్లాప్ మిత్రా సాలరీ ఎక్కడ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు కు ఆయన ఆదేశించారు.

## కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు హిందీ పోటీలు

పార్వతీపురం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ : పార్వతీపురం హిందీ ప్రచార సభ హైదరాబాద్ ను స్థాపించి 90 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా విద్యార్థులకు పలు హిందీ పోటీలను నిర్వహిస్తున్నారు . హైస్కూల్, కాలేజీ విద్యార్థులకు వేరువేరుగా హిందీ పోటీలను నిర్వహిస్తున్నట్లు హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఉపాధ్యక్షులు డా. మంచిపల్లి శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.పార్థసారథి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోనే శ్రీధర్ లు బుధవారం ఇక్కడ ఒక ప్రకటనలో తెలుపుతున్నారు.హిందీ వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీ, కథ-కవిత పఠనం పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యతకు హిందీ ప్రాముఖ్యత రాష్ట్రీయ ఏకతా కేలియే హిందీ కా మహత్వ" అనే అంశంపై హై స్కూల్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు కనీసం మూడు పేజీలకు తగ్గకుండా హిందీ భాషలో వ్యాసం రాసి ఈనెల 20వ తేదీన పార్వతీపురంలోని హిందీ పండిట్స్ ట్రైనింగ్ కాలేజీ చరవాణి 76800 67532 లో ఇవ్వాలని తెలిపారు. వ్యాసం మొదటి పేజీలో పేరు, స్కూల్,కాలేజీ పేరు, చదువు, మొబైల్ నెంబర్ వివరాలను రాయాలని పేర్కొన్నారు. పాల్గొన్న వారందరికీ పార్టిసిపేట్ సర్టిఫికెట్స్, విజేతలకు బహుమతులు అందజేస్తారు. విజేతలకు జ్ఞాపికలు మే నెలలో హైదరాబాదులో జరగనున్న హిందీ ప్రచార సభ హైదరాబాద్ 90 ఏళ్ల ఉత్సవం గ్రానైట్ జూబ్లీ కార్యక్రమంలో పెద్దల చేతుల మీదుగా అందజేస్తారని మంచిపల్లి శ్రీరాములు, ఎం.పార్థసారథి, శ్రీధర్ లు తెలిపారు.

## పాలకొండ నగర పంచాయతీ కమీషనర్‌గా రత్నరాజ్



పాలకొండ, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ : పాలకొండ నగర పంచాయతీ కమీషనర్‌గా ఎస్‌జెవి రత్నరాజ్ బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. గతంలో పనిచేసిన కమీష నర్ ఏసీబి ట్రాప్ కు గురి కావడంతో ఆయన స్థానం లో మేనేజర్ జయరాం కు అదనపు బాధ్యతలు ఇచ్చారు. ఇప్పుడు రెగ్యు లర్ కమీషనర్ గా రత్నరాజ్ బాధ్యతలు స్వీకరించారు.

# కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి



**బొబ్బిలి ఏప్రిల్ 16: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండల పరిధిలో ఉన్నటువంటి సిహెచ్ బొడ్డవలస. గోపాల్ రాయుడుపేట, నారాయణప్ప వలస, కాసిందొర వలస, రామన్నదొర వలస పంచాయతీల పరిధిలో ఉన్నటువంటి వందలాది ఎకరాల ప్రభుత్వ డిపట్టా మరియు ఫారెస్ట్ భూములను బొబ్బిలి పట్టణానికి చెందిన కొంతమంది వెలమదొరలు, డాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూటమి ప్రభుత్వ పెద్దల పేర్లు చెప్పుకొని దర్జాగా కబ్జాలు చేసి అనుభవిస్తున్నారని సిపిఐ జిల్లా నాయకులు ఆరోపించారు. ఇటువంటి ఆక్రమణదారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న బొబ్బిలి సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తాడంగి ఎండు దొర రెవెన్యూ శాఖ మరియు ఫారెస్ట్ శాఖ అధికారులను అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ బొబ్బిలి రెవెన్యూ శాఖకు సంబంధించిన ఒక విఆర్వో అండదండలతో రాత్రికి రాత్రే ప్రభుత్వ భూమి, ఫారెస్ట్ భూమి రికార్డులను జిరాయితి భూములుగా తారుమారు చేసి 100 కోట్లకు పైగా అవినీతి సంపాదన కూడగట్టుకున్నాడని ఆరోపించారు.

ఈ వీఆర్వో పుణ్యమా అని అమాయక గిరిజనులు ను భయపెట్టి పట్టణానికి చెందిన కొంతమంది వ్యక్తులను వందలాది ఎకరాలకు ల్యాండ్ లార్డ్ యజమానులుగా మారారని అన్నారు. ఇప్పటికే వందలాది ఎకరాల ప్రభుత్వ డిపట్టా. మరియు ఫారెస్ట్ భూములను కొంతమంది బడా బాబులు కారు చౌకగా అమాయక గిరిజన పేదల నుండి కొనుగోలు చేసి దర్జాగా అనుభవిస్తున్నారని. బొబ్బిలి రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం అసమర్థత వలన అధికార పార్టీ పెద్దల పేర్లు చెప్పుకొని కొంతమంది బడాబాబులు ఏదైతే ప్రభుత్వ డి పట్టా మరియు ఫారెస్ట్ భూములు ఉన్నాయో వాటిని కూడా లీజు పేరుతో అమాయక గిరిజనులను మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖల అధికారులు కళ్ళు తెరిచి గిరిజన భూములను మరియు ప్రభుత్వ డిపట్టా భూములను క్రియా విక్రయాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## రేగిడి హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 16 (మేజర్ న్యూస్:** గుమ్మ లక్ష్మి పురం మండలం రేగిడి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ తోట రమేష్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం(జి ఎస్ యు) అఖిల భారత విద్యార్థి సమాఖ్య,(ఏ ఐ ఎస్ ఎఫ్ )గిరిజన అభ్యుదయ సంఘం, అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్ )ట్రైబల్ రైట్స్ ఫోరమ్(టీ ఆర్ ఎఫ్ ) ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీ ఎస్ ఎఫ్) ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏ టీ ఏ ) ప్రోగ్రాసీవ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజషన్ (పి డి ఎస్ ఓ)సంఘాల నాయకులు పి.రంజిత్ కుమార్, టీ.సాయి బాబు, పి.సురేష్,బీ. రవికుమార్,ఏ.చంద్ర శేఖర్,పి. భగవాన్, బీ.టీ.నాయుడు, ఎం.అమర్నాథ్, ఐ.రామకృష్ణ, సోమేశ్ తదితరులు డిమాండ్ చేసారు. ఈ మేరకు బుధవారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేసారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ఆసుపత్రి లో ఆర్ ఎం పి తో గిరిజన బాలికను మహిళా ఉపాధ్యాయులు లేకుండా రహస్యంగా వైద్యం చేయించిన హెడ్ మాస్టర్ తోట రమేష్ పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. పాఠశాల ఉన్న రేగిడి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సీ)ఉన్నా ప్రైవేట్ క్లినిక్ కురుపాంలో ఆర్ ఎం పీ తో వైద్యం చేయించిన కురుపాం లో కూడా సామజిక ఆరోగ్య కేంద్రం (సీ హెచ్ సీ) ఉన్నా ఆర్ ఎం పీ తో వైద్యం చేయించాల్సిన అవసరం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ విషయంపై11 వ తేదీన కలెక్టర్కు, పిర్యాదు చేసినా నేటి వరకు చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధికారులతో విచారణ కమిటీ వేశామని చెప్పిన కమిటీ విచారణ జరగ లేదని అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 21 సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున అన్ని సంఘాలతో కలిపి ధర్నా చేస్తామని ప్రకటించారు. హై కోర్ట్ సూచన ప్రకారం బాలికల విద్యా సంస్థ లో పురుష ఉపాధ్యాయులను నియమించకూడదని, కానీ పదోన్నతి ఇచ్చి నియమించిన అధికారుల తీరును హై కోర్ట్ దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు. అసలు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో (పి హెచ్ సీ, సీ హెచ్ సీ ) గిరిజనులకు వైద్య సేవలు లేవా? అని జిల్లా అధికారులను ప్రశ్నించారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి




**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 16 (మేజర్ న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కు మంచి స్పందన కనిపించింది. వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వచ్చి వినతులను సమర్పించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఆలకించి సంబంధిత అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అక్కన్వీనర్ పాడి సుదర్శన్రావు, నాయకులు వెంపటాపు భారతి పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్లకు బకాయున్న జీతాలు వెంటనే చెల్లించాలి



**బాడంగి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్నటువంటి గ్రీన్ అంబాసిడర్స్ కి సుమారుగా 6 నుంచి 15 నెలల వరకు జీతాలు బకాయించడం చాలా అన్యాయం అని వారి బకాయిలు ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎ సురేష్ మరియు మండలంలోని గ్రీన్ అంబాసిడర్లు అన్నారు బుధవారం వారంతా ఎంపీడీవో కార్యాలయం ముందు జీతాలు చెల్లించాలని కోరుతూ ధర్నా చేసి ఎంపీడీవో ఎస్ రామకృష్ణకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరుతూ వినతి పత్రం అందించారు.

## చేతి బోరు తొలగించడంపై ఫిర్యాదు



**పూసపాటిరేగ, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** ప్రజా ఆస్తుల పరిరక్షణలో భాగంగా మండల పరిషత్తులో వేసిన చేతి బోరును స్వార్థ ప్రయోజనాల కోసం తొలగించి ప్రహరీ గోడ నిర్మాణం చేశారంటూ వెల్టూరు పంచాయతీ కిలుగుపేట గ్రామానికి చెందిన జనసేన నాయకుడు కిలుగు గున్నారెడ్డి గ్రామస్తులతో కలిసి ఎంపీడీవో రాధిక కు బుధవారం ఫిర్యాదు చేశారు. గ్రామ కంఠంలో మండల పరిషత్ నిధులతో వేసిన చేతి బోరు వలన పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు తాగునీటికి ఉపయోగపడేదని, వేసిన చేతి బోరును గ్రామానికి చెందిన పూడి తౌడు రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం చేతి పోరును తొలగించారని, అంతేకాకుండా ఆ స్థలంలో అక్రమంగా ప్రహరీని కూడా నిర్మించడం వలన రహదారి కూడా కచించుకుపోయి రహదారి గుండా వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజా పరిరక్షణలో భాగంగా వేసిన చేతి %ొంవశ్రీట% తొలగించిన గ్రామస్తుడు తౌడు రెడ్డి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడమే కాకుండా రహదారిని కూడా ఆక్రమించిన దానిపై ప్రహరీ నీ తొలగించి రహదారి పునార్ధరణకు చర్యలు తీసుకోవాలంటే ఈ సందర్భంగా ఎంపీడీవో రాధికను గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు సత్తిరెడ్డి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, ఏప్రిల్ 16: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలంలో అలజంగి గ్రామంలో సీతారామ చెరువు ఉపాధి పనులను ఎంపిడిఓ పి రవికుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనిచేయు వేళలు పని ప్రదేశంలో సౌకర్యాలు మరియు పనిచేయుట్లో తగు సూచనలు జారీ చేసి ఉన్నారు. వారి వెంట స్థానిక ఏపీవో రాజు, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, మేట్లు, పాల్గొన్నారు.

## లాడ నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు బీటి రోడ్డు వేయాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 16. (మేజర్ న్యూస్):** స్వాతంత్ర్యం వచ్చి సుమారు 78 ఏళ్ళు కావచ్చినప్పటికీ నేటికీ రహదారి సౌకర్యం లేక గిరిజన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డును గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మట్టి కంకర పనులు కొంతమేరకు జరిగాయనీ, ఇప్పుడు ఆ రోడ్డు రవాణా సౌకర్యానికి అనుకూలించడం లేదనీ, దీని మూలంగా ప్రజలు పండించిన పంటలు మైదాన ప్రాంతాలకు తరలించాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పనని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.తమకు పక్కా రోడ్డు నిర్మాణాలు చేపట్టినట్లయితే ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులు అంటున్నారు. కూటమి ప్రభుత్వము ఏజెన్సీ ప్రాంతాలకు నిధులు కేటాయించి రోడ్డు పనులు జరుగుతున్న తరుణంలో మా గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ పెద్ద తిమ్మక ధర్మారావు మరియు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుచున్నారు.పాలకులు గానీ, ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మంజూరు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అనసభద్ర ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ వార్డెన్ సురేష్‌ని సస్పెండ్ చేయాలి



**పార్వతీపురం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ :** అనసభద్ర ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాల వార్డెన్ సురేష్ ను సస్పెండ్ చేయాలనీ ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్కువ మండలం అనసభద్ర ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులను కొట్టిన వార్డెను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు.ఆదివారం రాత్రి పాఠశాలలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్త దుస్తులు పోవడం వలన విద్యార్థులను బాధ్యులను చేస్తూ విద్యార్థులను శారీరక ఇబ్బందులకు గురి చేశారని విద్యార్థులు తమకు తెలియజేసినారు అని అన్నారు.విద్యార్థులు తల్లిదండ్రులకు ఎటువంటి సమాచారం ఇచ్చిన టిసి ఇచ్చేస్తామన్న వార్డెన్ పై మండిపడ్డారు.అలాగే నిన్నటి రోజున విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ ని నిలదీయగా,ప్రిన్సిపాల్ నాకు ఎటువంటి సమాచారం రాలేదు అనడం విడ్డూరంగా ఉందన్నారు.అలాగే మౌలిక వసతులు మరియు భోజనాలు చాలా ఇబ్బందులుగా ఉన్నాయని విద్యార్థులు తెలియజేశారన్నారు.తక్షణమే సంబంధిత విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి సమగ్ర విచారణ జరిపే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## యూనిక్ హాస్పటల్ మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి




**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 16 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో సంత ఆవరణంలో బుధవారం యూనిక్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ, గుమ్మలక్ష్మీపురం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ మెగా మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే బిపి, షుగర్ టెస్టులను చేయించుకున్నారు. మెడికల్ క్యాంపు కి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను వైద్య సిబ్బంది అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, కలిసేట్టి కొండయ్య, నాయకులు కోలా రంజిత్ కుమార్, వెంపటాపు భారతి, వైద్యులు భవాని, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల రుణ ప్రణాళిక అమలు చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 16 (మేజర్ న్యూస్):** స్వయం సహాయక సంఘాల రవాణా ప్రణాళికలను వెలుగు సిబ్బంది సకాలంలో అమలు చేయాలని డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పి. సుధారాణి తెలిపారు. బుధవారం ఆమె స్థానిక వెలుగు కార్యాలయంలో వెలుగు సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులతో సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. గుమ్మలక్ష్మీపురం మండల సమాఖ్య లో స్వయం సహాయక సంఘాల రుణ ప్రణాళిక మరియు సభ్యుల జీవనోపాధుల పై , అన్నీ రకాల ప్రాజెక్టు ప్రయారిటీ వర్క్ పై సమీక్ష సమావేశం నిర్వహించినారు. వెలుగు సమాఖ్య సిబ్బంది తమకు అప్పుచెప్పిన పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో వెలుగు ఏ.పి.యం రామకృష్ణ, ఎల్. హెచ్ సీతాపతి, ఏ.పి.యం చేయూత, సి.సి లు మరియు వి. ఓ. ఏ లు పాల్గొన్నారు.

## అందరి ఆమోదంతో గ్రామాభివృద్ధికి ప్రణాళికలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ అభి వృద్ధికి అందరి ఆమోదంతో అవ సరమైన ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందని గరుగు బిల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి అన్నారు. గరుగుబిల్లి గ్రామ పంచాయతీ గ్రామ సభను బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇందుమతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగు తుందన్నారు.అందరి ఆ మోదముతో గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రణాళి కలను తయారు చేయడం జరుగు తుందని పేర్కొన్నారు.గ్రామ పంచా యతీలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బం దులకు గురికాకుండా ఉండేలా మంచి నీటి బోరుబావులను పూర్తి స్థాయిలో మెరుగుపరిచామని సర్పంచ్ వెల్లడించారు.ఈకార్య క్రమంలో గ్రామపంచాయతీ కార్య దర్శి నారంశెట్టి కీర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ నెల్లి ఉమామహే శ్వరరావు,నంది వాడ శ్రీకాంత్, అంగన్వాడి వర్కర్లు పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, నెల్లి శ్రీనువాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని అంగ న్వాడీ కేంద్రం(2)లో బుధవారం గర్భిణీలకు సామూ హిక సీమంతాలు కార్యక్రమమును నిర్వహించారు. సామూహిక సీమంతాలు కార్యక్రమం ను కొమ రాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గౌట్టాపు సుగుణకుమారి, పెదగు డబ ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి,ఆధ్వర్యం లో గర్భిణీలకు సామూహిక సీమం తాలు నిర్వహించారు.ఈసందర్భం గా గర్భిణీలకు గాజులు, జాకెట్టు ముక్కలు, పళ్ళు, స్వీట్లు,అందజేశా రు. అనంతరం అంగన్వాడి వర్కర్ పల్ల కృష్ణవేణి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పోషకాహార లోపం మరియు రక్తహీ నతతో బాధపడకుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాలతో కూడిన బలవర్ధకమైన పోషకాహారమును అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.




# అడ్మిషన్ డ్రైవ్‌ను ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ :** పాఠశాలల్లో అడ్మిషన్ డ్రైవ్ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో అడ్మిషన్ లు, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల విద్యా ఆరోగ్య స్థాయిలను గూర్చి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఉంటున్న చిన్నారులు అందరూ ఒకటవ తరగతిలో విధిగా చేర్చాలని ఆయన ఆదేశించారు. ఏ ఒక్క విద్యార్థి పాఠశాలలో చేరకుండా ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో కాకుండా బయట ఉన్న చిన్నారులను సైతం గుర్తించి చేర్చాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఈ నెల 19వ తేదీన వీడ్కోలు కార్యక్రమం జరుగుతుందని, 21వ తేదీ నాటికి పిల్లలు అందరూ పాఠశాలల్లో ఉండాలని ఆయన చెప్పారు. గత ఏడాది ఒకటవ తరగతిలో 10,932 మంది చేరడం జరిగిందని, దాదాపు అదే స్థాయిలో విద్యార్థులు ఈ ఏడాది చేరాలని ఆయన ఆదేశించారు. ఏడవ తరగతి నుండి 8వ తరగతి, 10వ తరగతి నుండి ఇంటర్మీడియట్ లేదా ఇతర కోర్సుల్లో చేరే విద్యార్థులపైన దృష్టి సారించాలని ఆయన తెలిపారు. 12,270 మంది 7వ తరగతి చదువుతున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో 9,200 సీట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి పాఠశాల ఆహ్లాదకరంగా ఉండాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని ఆయన అన్నారు. బడి బయట వివిధ కారణాల వలన ఉన్నవారి వివరాలు సంపూర్ణంగా సేకరించాలని, వారి విద్యా పరిస్థితులు తెలుసుకోవాలని ఆయన ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలలో తప్పిన వారిని వెంటనే సప్లిమెంటరీ పరీక్షలకు పంపించాలని, ఇందుకు మండల విద్యా శాఖ అధికారులు బాధ్యత వహిస్తారని ఆయన అన్నారు. పాఠశాల పరిస్థితులు మెరుగు కావాలని, విద్యా ప్రమాణాలు పెరగాలని, విద్యార్థులకు చక్కని ప్రేరణ కల్పించాలని ఆయన సూచించారు. విద్యలో ఉన్నత అర్హతలు గల ఉపాధ్యాయులు ఉన్నారని, పోటీ పరీక్షలలో విజయం సాధించి ఉద్యోగాలు పొందారని అదే స్ఫూర్తితో మంచి ప్రమాణాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి డి మంజుల వీణ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎన్ కృష్ణ వేణి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఇ అప్పన్న, సమగ్ర శిక్ష ఏపీసి ఆర్ రాజేశ్వర రావు, సిడిపీఓలు, డిప్యూటీ విద్యా శాఖ అధికారులు, ఎం ఇ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## తూతు మంత్రంగా మండల ప్రజా పరిషత్ సమావేశం



**బలిజిపేట ఏప్రిల్ 16 మేజర్ న్యూస్:** మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశము బుధవారము ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు రవికుమార్ బీసీ కార్పొరేషన్ రుణాలు గూర్చి ప్రశ్నిం చగా ఎంపీడీవో నగేష్ సమాధానముగా మండలములో బీసీ కార్పొరేషన్ రుణముల కొరకు 750 ఆన్లైన్ దరఖాస్తులు వచ్చాయని తదుపరి ఇంటర్వ్యూ చేయగా 126 పేర్లను ఎమ్మెల్యే సిఫార్సు మేరకు జాబితాను ఖరారు చేసినట్లు తెలి పారు పలువురు ఎంపీటీసీ సభ్యులు దానికి సమాధానముగా బిసి రుణాలు కోసం ఆన్లైన్ దరఖాస్తులు ఎందుకు పెట్టించారని ప్రశ్నించగా నేను నామమాత్రముగా ఉన్నానని ఎంపీడీవో సమాధానం ఇచ్చారు తదుప రి తాసిల్దార్ రత్నకుమారి మాట్లాడుతూ మండలములో శివరామపురం గంగాపురం పాలగర గ్రామములో చేస్తున్నామని యజమానిని భూమి దగ్గర నుంచి ఫోటో తీయించి ఆన్లైన్లో చేస్తున్నామని తెలిపారు

తరువాత ఉపాధి హామీ మరియు వ్యవసాయ శాఖ వైద్యశాఖ గృహ నిర్మాణ శాఖ వివిధ శాఖ అధికారు తమ శాఖల గూర్చి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడివాడ నాగమణి జడ్పిటిసి సభ్యులు అలజంగి రవికుమార్ ఎంపీడీవో నగేష్ ఈ ఓ పి ఆర్ డి పుష్పారావు మరియు గ్రామ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మండల అధికారులు ఈ సమావేశమునకు హాజరయ్యారు

# డీజీపీ చేతుల మీదుగా ఏబీసీడీ అవార్డు అందుకున్న జిల్లా పోలీసులు




**విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వివిధ జిల్లా పోలీసులు మూడు మాసాల్లో చేధించిన కేసుల దర్యాప్తును పరిశీలించి, వాటిలో ఉత్తమంగా దర్యాప్తు చేసిన కేసులకు ఇచ్చే ఎ.బి.సి.డి. (అవార్డు ఫర్ బెస్ట్ ఇన్ క్రైం డిటెక్షన్) అవార్డులలో విజయనగరం జిల్లా పోలీసులకు మూడవ స్థానం లభించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 16న తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ - డిజిటల్ అరెస్టు కేసును చేధించుటలో విజయనగరం జిల్లా పోలీసులు చక్కని ప్రతిభ కనబర్చారన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలకు డిజిటల్ అరెస్టు మరియు ఇతర సైబరు నేరాలు గురించి అవగాహన కల్పించాలన్నారు. టెలిగ్రాం యాప్ ద్వారా ప్రజలను మభ్య పెడుతూ, ఎక్కువగా మోసాలకు పాల్పడుతున్నారని, అటువంటి టెలిగ్రాం గ్రూపులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను రాష్ట్ర డిజిపి ఆదేశించారు. కేసుల దర్యాప్తులో డిజిటల్ అరెస్టు అన్నది లేదని, ఎవరైనా ఈ తరహా నేరాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర డిజిపి హెచ్చరించారు. కొంతమంది వ్యక్తులు కమీషన్లకు ఆశ పడి టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా సైబర్ మోసాలకు పాల్పతున్నారని, వారిపై సాంకేతిక ఆధారంగా నిఘా పెట్టాలని, వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ మూడు మాసాలకు ఒకసారి వివిధ జిల్లా పోలీసులు చేపట్టిన దర్యాప్తు, చేధించిన కేసుల్లో ఉత్తమంగా ఎంపిక

చేసిన కేసులకు “అవార్డు ఫర్ బెస్ట్ ఇన్ క్రైం డిటెక్షన్” అవార్డుకు ఎంపిక చేసి, రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేస్తారు. 2024సం. నాలుగవ క్వార్టరుకు వివిధ జిల్లాల కేసుల దర్యాప్తును పరిశీలించి, విజయనగరం జిల్లా వన్ టౌన్ పోలీసులు చేధించిన డిజిటల్ అరెస్టు కేసుకు ఎబిసిడి అవార్డుల్లో మూడవ స్థానం లభించిందన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన వన్ టౌన్ ఇన్స్పెక్టరు, ఎస్ఐ వి.ఎల్.ప్రసన్న కుమార్, కానిస్టేబులు వై.రామరాజు లతోపాటు కేసు దర్యాప్తులో ఎప్పటికప్పుడు దిశా నిర్ధేశం చేసి, ఆయా రాష్ట్రాల పోలీసుల సహాయ, సహకారాలు లభించే విధంగా చర్యలు చేపట్టిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా ఎబిసిడి అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఎబిసిడి అవార్డు అందుకున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, వన్ టౌన్ ఇన్స్పెక్టరు

ఎస్.శ్రీనివాస్, ఎస్ఐ వి.ఎల్.ప్రసన్న కుమార్, కానిస్టేబులు వై.రామరాజు లను రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా మరియు ఇతర పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. ఈ కేసులో ఫిర్యాది సకాలంలో పోలీసులను ఆశ్రయించడం, నేషల్ సైబరు క్రైం పోర్టల్ ఫిర్యాదు చేయడం వలన నిందితుల ఖాతాల్లోని రూ. 22 లక్షలను ఫ్రీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితులు జమ్ము కాశ్మీర్కు చెందిన ఎ-1 ముమిన్ తారిక్ భట్ ను అరెస్టు చేసామన్నారు. ఎ-1 ముమిన్ తారిక్ భట్ ఇచ్చిన సమాచారంతో వన్ టౌన్ ఇన్స్పెక్టరు ఎస్.శ్రీనివాస్ మరియు ఇతర పోలీసు బృందం మహారాష్ట్ర వెళ్ళి, డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించిందనట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ముఠా టెలిగ్రాం యాప్ ద్వారా గ్రూపుగా ఏర్పడి, దేశ వ్యాప్తంగా ఇదే తరహాలో డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలకు పాల్పడుతూ, పెద్ద మొత్తంలో డబ్బులను దోచుకుంటున్నా

రన్నారు. ఎ-2 ఖసిడ్జి చంద్రకాంత్ సుతార్ (24 సం.లు), ఎ-3 క్లెవిన్ గ్లెన్ బ్రిట్టో (21 సం.లు) ఎ-4 నితిన్ నందలాల్

సరోజ్ (23 సం.లు), ఎ-5 సైఫ్ తలమీ దమంద్ (31 సం.లు) అనే మహారాష్ట్రలోని ముంబయి, పూణేకు చెందిన

నలుగురు నిందితులను అరెస్టు చేసారన్నారు. నిందితుల వద్ద నుండి రూ.10 లక్షల నగదు, రూ.9.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, ఆరు మొబైల్ ఫోన్లును సీజ్ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషను ద్వారా వివరించారు. ఎబిసిడి అవార్డుల్లో వెస్ట్ గోదావరి పోలీసులకు ప్రధమ బహుమతి, సత్యసాయి జిల్లా పోలీసులకు ద్వితియ బహుమతి, విజయనగరం జిల్లా పోలీసులకు తృతీయ బహుమతి, గుంటూరు జిల్లా పోలీసులకు కన్సోలేషను బహుమతి లభించాయి. మంగళగిరిలోని రాష్ట్ర డిజిపి కార్యాలయంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో సిఐడి డిజి

రవిశంకర్ అయ్యన్నార్, ఇంటిలిజెన్సు అడిషనల్ డిజి మహేష్ చంద్ర లడ్డా, మధుసూధన రెడ్డి, ఐజి కే.శ్రీకాంత్, ఆకే రవికృష్ణ, హరికృష్ణ, రవి శంకర్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాలినడకన నిరసన....
# సమస్య పరిష్కారానికి టీడీపీ హామీ






**చీపురుపల్లి ఏప్రిల్ 16 మేజర్ న్యూస్:** అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, స్థానికులకు 75 శాతం ఉపాధి అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సి ఐ టి యు ఆధ్వర్యంలో బుధవారం సామూహిక రాయభారం పేరుతో నిరసన వ్యక్తం చేస్తూ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు కి వినతి పత్రం అందజేశారు. మండలంలోని కర్లాం గ్రామం నుండి చీపురుపల్లి లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు సుమారు పది కిలోమీటర్లు కాలినడకన కర్లాం శ్రీ వెంకట్రామా పౌల్ట్రీ లో పనిచేస్తున్న కార్మికులు నిరసన తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సామూహిక రాయబారం పేరుతో పాదయాత్ర నిర్వహించి వారి సమస్యలను స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లి నాయుడుకు వినతి పత్రం ద్వారా తెలియజేశారు. మండలం లోని కర్లాం శ్రీ వెంకటరామ పౌల్ట్రీస్ కార్మికుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. పౌల్ట్రీ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మార్చి 8వ తేదీ నుంచి నిరసన తెలియజేస్తున్నప్పటికీ యాజమాన్యం కనీసం పట్టించుకోకపోవడంతో ఇటువంటి కార్యక్రమాల్ని చేపడుతున్నట్లు కార్మికులు వివరించారు. స్థానికంగా పనిచేస్తున్న తమను విధులు నుంచి తొలగించి ఇతర రాష్ట్రాలకు వెళ్లాలంటూ యాజమాన్యం ఒత్తిడి చేయడంతో తాము నిరాకరించినందుకు విధులు నుండి తొలగించారని కార్మికులు వాపోయారు. అక్రమంగా తొలగించిన కార్మికులందరినీ డిసిఎల్ డైరెక్షన్ కు లోబడి విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్థానికులకు 75 శాతం ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. కోళ్ల ఫారంనకు సమీపంలో గల గ్రామాల నుండి నిత్యం రాకపోకలు సాగిస్తూ విధులు నిర్వహిస్తున్న తమను ఇతర రాష్ట్రాలకు బదిలీ చేస్తే తాము ఎలా బ్రతకగలమంటూ వారు వాపోయారు. ఈ మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కిమిడి రామ్ మల్లి నాయుడుకు వినతి పత్రాన్ని కార్మిక సంఘాల నాయకులు ఆధ్వర్యంలో అందజేశారు. ఆయన స్పందిస్తూ రెండు మూడు రోజులలో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు వెనిదిగారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు టివి రమణ, ఏ గౌరినాయుడు, ఐ. గురునాయుడు, టి. ఈశ్వరరావు, సూరిబాబు, గొల్లబాబు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# గౌరీ నాయుడుకి యువ సాహితీ పురస్కారం



**లక్కవరపుకోట, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్:** మండలములోని కిత్తన్నపేట గ్రామానికి చెందినయువ సాహితీవేత్త, రచయిత, విశ్లేషకుడు, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ కిలారి గౌరీ నాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో యువ సాహితీ పురస్కారం అందుకున్నారు. కోనసీమ రచయితల సంఘం మరియు అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో అమలాపురంలో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో గౌరీ నాయుడు ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. సామాజిక సాంస్కృతిక చైతన్య సాహిత్యం అనే అంశంపై కవిత గానం చేశారు. అభ్యుదయ గీతాలను కూడా ఆలపించి ప్రేక్షకులను అలరించారు. మాతృభాష, సంస్కృతి, సాహిత్య, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి సాహిత్య సంస్థల ద్వారా సాహిత్య వ్యాప్తికి గౌరీ నాయుడు చేస్తున్న విశేష కృషి కి జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే అనేక కార్యక్రమాలు విద్యాసంస్థల్లో నిర్వహించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. సాహిత్య ,సంగీత, సాంస్కృతిక, పరిశోధన ,కళా రంగాలలో గౌరీ నాయుడు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ ప్రతాప్, శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు సిహెచ్. లలిత, ఆంధ్రప్రదేశ్ తెలుగు అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరసింహమూర్తి, కోనసీమ రచయితల సంఘం ప్రతినిధులు బి. వి. వి .సత్యనారాయణ, పార్థసారథి, రమావతి, తదితరులు గౌరీ నాయుడుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవులు, కళాకారులు, సాహిత్య అభిమానులు గౌరీ నాయుడు కి అభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యులు, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ముప్పై రెండు ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీ శ్రీ కళావేదిక నన్ను సత్కరించడం జీవితంలో మరిచిపోలేని ఒక అపూర్వ సన్నివేశంగా మిగిలిపోతుందని గౌరీ నాయుడు పేర్కొన్నారు. సాహిత్య రంగంలో కృషి చేయడానికి సహకరించిన, ప్రోత్సహిస్తున్న సాహిత్య గురువులకు, విద్య నేర్పిన గురువులకు, శ్రేయోభిలాషులకు గౌరీ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా టంగుటూరి వీరేశలింగం పంతులు జయంతి



**లక్కవరపుకోట, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్:** మండలములోని జమ్మదేవిపేట గ్రామ కేంద్రంగా నడపబడుతున్న మహాత్మా జ్యోతి బా పూలె బి సి బాలికల పాఠశాలలో సంఘసంస్కర్త నవ యుగ వైతాళికుడు టంగుటూరి వీరేశలింగం పంతులియొక్క 177 వ జయంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా అయన చిత్రపటానికి ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్రో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్త్రీ విద్యకై పాటు పడటమే కాకుండా బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించారని మగపిల్లల్లతో ఆడపిల్లలు చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారని అంటారని వారీగా చూసే పిల్లల్ని కూడా పాట శాలలో చేర్చుకుని అందరితో కూర్చోబెట్టి పాఠాలు నేర్పేవారని వితంతు పునర్వివాహాలు చేసారని ఇలాంటి మహానుభావుల కృషి వలెనే సమాజం లో గల అనేక మూడాచారాలు అసమానతలు తగ్గుతూ వస్తున్నాయన్నారు.

## మన ఊరు మన బడి లోనే మీ పిల్లలను చేర్పించండి



లక్కవరపుకోట, **ఏప్రిల్ 16 మేజర్ న్యూస్:** మన ఊరు మన బడి లోనే మీ పిల్లలను చేర్పించండి, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించండి. అంటూ కొట్యాడ జడ్పీ ఎచ్ ఎస్ ఉపాధ్యాయులు పలు గ్రామాలలో బుధవారం ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రలతో మాట్లాడారు తమ పాఠశాలలో విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు అవసరం అయిన సకల సదుపాయాలు ప్రభుత్వము కల్పించింది అని అలాగే ఉత్తమ ఉపాధ్యాయులు ఉన్నారని కావున ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి అని అభ్యర్ధించారు గుణాత్మకమైన విద్య అందించే బాధ్యత మాది అని చెరువు పనుల్లో ఉన్న తల్లిదండ్రులకు కలిసి కరపత్రాలను పంచి నేడు కొట్యాడ కలగాధ గ్రామాలలో తల్లిదండ్రులను కలిసి భ్యర్థించారు ప్రవేటు పాఠశాలల కి ఏ మాత్రం తీసిపోనీ విదంగా ఎటువంటి ఫీజు కట్టకుండా పుస్తకాలు బట్టలు భోజనం ఉచితంగా అందిస్తూ ఉత్తమ ర్యంకులు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించి కొట్యాడ పాఠశాల లో సత శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు అని తెలిపారు ఈ ప్రచార కార్యక్రమము లో ఉపాధ్యాయులు గుమ్మడి శ్రీనివాసరావు, బండారు నారాయణ రావు, అవతారం, కామేష్ పట్టాలు మాస్టర్లు తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు

## వీరేశలింగం పంతులు గొప్ప సంస్కర్త



**బొబ్బిలి ఏప్రిల్ 16: మేజర్ న్యూస్:** ఆంధ్ర రాజా రామ్మోహన్ రాయ్ గా పిలవబడే కందుకూరి వీరేశలింగం తెలుగు నాట గొప్ప సంఘ సంస్కర్తని రోటరీ, మరియు కారుణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు అన్నారు. వీరేశలింగం పంతులు జయంతి నేపద్యలో ఆయన తెలుగు ప్రజలకు చేసిన సామాజిక సంస్కరణలు లు స్మరిస్తూ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసి రాజు మాట్లాడుతూ మహిళాభ్యుదయం విద్యతోనే ముడిపడి యున్నదని నమ్మి మహిళా విద్యను ప్రోత్సహించారు. ఆనాటి సమాజాన్ని ఎదిరించి వితంతు పునర్వివాహాలు ప్రోత్సహించి వితంతువులకు వివాహాలు చరిపించి సంఘాన్ని సంస్కరించిన మహాను బావుడు వీరేశలింగం పంతులుగారని అన్నారు. ఈరోజు మహిళలు విద్యావంతులై అన్నిరంగాల్లో స్వేచ్ఛగా ముందుకు వెళ్తున్నారంటే ఆయన కృషే నని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రోటరీ ప్రతినిధులు శ్రీ హరి, శివ కాంత్, సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త వెన్నంటే టీడీపీ



**చీపురుపల్లి ఏప్రిల్ 16 మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిధి, అలాంటి కార్యకర్తకు ఏ కష్టమొచ్చినా అండగా నిలుస్తామని, పార్టీకి ఊపిరైన కార్యకర్తలకి వెన్నంటే తోడుగా నిలుస్తామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు బరోసా ఇచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో "కార్యకర్తే అధినేత" అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యకర్తలు, ప్రజల నుండి వచ్చిన వినతలు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కాము నాయుడు, సారేపాక సురేష్, బలరాం, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్పొరేటర్లకు విప్ జారీ: అమర్‌నాథ్



**విశాఖపట్నం, ఏప్రిల్ 16: మేజర్ న్యూస్:** విశాఖపట్నం నగర మేయర్ పీఠంను అడ్డదోవలో దక్కించుకునేందుకు తెలుగుదేశం పార్టీ కుట్రలు చేస్తోందని వైయస్ఆర్‌సీపీ నేతలు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మేయర్ గొలగాని హరివెంకట కుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ఆర్‌సీపీ విశాఖ నగర కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ బలం లేకపోయినప్పటికీ తెలుగుదేశం విశాఖ మేయర్ పదవిపై అవిశ్వాసం తీర్మానానికి నోటీస్ ఇవ్వడం వెనుక వారి కుతంత్రం దాగి ఉందని మండిపడ్డారు. విశాఖ మేయర్ పీఠంపై ఒక యాదవ సామాజికవర్గంకు చెందిన బీసీ మహిళ కూర్చోవడాన్ని తెలుగుదేశం జీర్ణించుకోలేక పోతోందని ధ్వజమెత్తారు. టీడీపీ కుట్రలను ఛేదిస్తామని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వైయస్ఆర్‌సీపీ ధైర్యంగా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇంకా వారు ఏమన్నారంటే...

**కార్పొరేషన్‌లో బలం లేకపోయినా బరితెగిస్తున్నారు**

**మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**

విశాఖ కార్పొరేషన్‌లో కూటమి పార్టీలకు బలం లేకపోయినా నగర మేయర్ మీద అవిశ్వాస తీర్మానం పెట్టడానికి నెలరోజులుగా టీడీపీ, జనసేన నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారు. కేవలం మరో 11 నెలలు మాత్రమే ఉన్న పదవీ కాలాన్ని చేజిక్కించుకోవడానికి కుట్రలు చేస్తున్నారు. మా పార్టీ నుంచి ఫ్యాన్ గుర్తుపై గెలిచిన కార్పొరేటర్లను ప్రలోభపెట్టి, లొంగని వారిని బెదిరించి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి తమ పార్టీల్లో చేర్చుకుంటున్నారు. 1995 నాటి వైస్రాయ్ హోటల్ రాజకీయంను, చంద్రబాబు చేసిన చారిత్రాత్మక వెన్నుపోటు కుతంత్రాన్ని విశాఖలో మొదలుపెట్టారు. అవిశ్వాస తీర్మానం ఎట్టిపరిస్థితుల్లో జరగడానికి వీల్లేదని, మిగిలిన పదవీ కాలంలో కూడా మేయర్ గా హరివెంకట కుమారి కొనసాగాలని పార్టీ నాయకులంతా నిర్ణయించారు. వైయస్సార్సీపీ నుంచి ఫ్యాన్ గుర్తుపై గెలిచిన 58 మంది సభ్యులకు రేపు విప్ కూడా జారీ చేస్తున్నాం. ఈనెల 19న నిర్వహించనున్న అవిశ్వాస తీర్మాన కార్యక్రమానికి కూడా వెళ్లకూడదని పార్టీ నిర్ణయించింది. పార్టీ విప్ ధిక్కరించి హాజరైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పార్టీ అధికారంలో ఉంది కదా అని అడ్డగోలుగా ప్రతిపక్ష పార్టీ మీద దాడులు చేసి బెదిరించి పదవులు చేజిక్కించుకోవాలని చూస్తున్న అధికార పార్టీ ఆగడాలను కూడా విశాఖ ప్రజలంతా గమనిస్తున్నారు. తమ అమూల్యమైన ఓటు ద్వారా ఐదేళ్లపాటు ప్రజలిచ్చిన అధికారాన్ని అడ్డదారిలో పొందాలని టీడీపీ అనుకోవడం చాలా తప్పు. ఇలాంటి చర్యలను వైయస్సార్సీపీ వ్యతిరేకిస్తుంది.

**యాదవ మహిళ మీద ఇన్ని కుట్రలా?**

**: మేయర్ హరి వెంకట కుమారి**

చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా యాదవ కులానికి చెందిన బీసీ మహిళనైన నాకు ఆనాడు వైయస్ జగన్ గారు విశాఖ మేయర్‌గా అవకాశం కల్పించారు. జనరల్ స్థానం అయినప్పటికీ బీసీ మహిళలను రాజకీయంగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్ గారు ప్రాధాన్యత ఇచ్చారు. విశాఖ కార్పొరేషన్‌లో యాదవ సామాజికవర్గానికి చెందిన 22 మందికి వైయస్సార్సీపీ కార్పొరేటర్లుగా బీఫారం ఇస్తే 13 మంది విజయం సాధించారు. అదేవిధంగా 22 మంది కాపు సామాజిక వర్గానికి చెందిన వారు విజయం సాధించారు. బీసీలను రాజకీయంగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో యాదవ కులానికి చెందిన మహిళలైన నాకు మేయర్‌గా అవకాశం కల్పించి ప్రోత్సహించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి మేయర్ పదవిని చేజిక్కించుకోవడంలో భాగంగా అడ్డదారులు తొక్కుతోంది. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు మా కార్పొరేటర్లను బెదిరించి కేవలం 11 నెలల కాలమే ఉన్న మేయర్ పీఠం కోసం అరాచకం సృష్టిస్తున్నారు. కొద్ది కాలం పదవి కోసం బీసీ మహిళకు అన్యాయం చేయడం న్యాయమేనా? నామీద అవిశ్వాస తీర్మానం పెట్టడం ఎంత వరకు సమంజసమో యాదవ సామాజకి వర్గానికి చెందిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మరోసారి పునరాలోచించాలి. నాడు వైయస్సార్సీపీలో ఉన్న వంశీకృష్ణ శ్రీనివాస్ మేయర్ పీఠం దక్కలేదనే కోపంతో జరగబోయేది చూస్తారు, అనుభవిస్తారు అని మాట్లాడారు. దీనికి సంబంధించిన ఆనాడు ఆయన మాట్లాడిన దృశ్యాలను కూడా ఈ మీడియా సమావేశం ద్వారా ప్రజలంతా చూసేందుకు ప్రదర్శిస్తున్నాను. ఇప్పుడు సొంత యాదవ కులానికి చెందిన మహిళ కంట్లో కన్నీరు చూడాలని మరో టీడీపీ ఎమ్మెల్యేతో కలిసి ఇన్నికుట్రలు చేస్తున్నారు. యాదవ సామాజిక వర్గంకు దక్కిన ఒక గౌరవాన్ని తమ చేతులతోనే చెరిపేయాలని వారు భావిస్తున్నారు. గడిచిన నాలుగేళ్లలో మేయర్‌గా కులాలు, మతాలకు అతీతంగా మా పార్టీ సిద్ధాంతం ప్రకారం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. యాదవ కులానికి ఒక కమ్యూనిటీ భవనం కావాలని నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ని అడిగిన వెంటనే ఆయన అంగీకరించడం, ఎండాడ హైవే పక్కనే అర ఎకరం స్థలం కేటాయించడం, భవన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేయడం జరిగింది. గోకుల్ పార్కును కూడా అభివృద్ధి చేయడం జరిగింది.

**- విప్‌ను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**: మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ**

గత కొన్ని రోజులుగా మేయర్ పదవి కోసం కూటమి ప్రభుత్వం కుట్ర రాజకీయాలు చేస్తోంది. బీసీలను, మహిళలను రాజకీయంగా ఉన్నత స్థానాలకు తీసుకురావడం కోసం యాదవ కులానికి చెందిన గొలగాని హరివెంకట కుమారిని ఆనాడు వైయస్ జగన్ గారు మేయర్‌గా ఎంపిక చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక ఆమెను గద్దె దించడానికి అడ్డదారులు తొక్కుతోంది. కార్పొరేషన్ నిధులను తెలుగుతమ్ముళ్లకు దోచిపెట్టడానికి కుట్రలు చేస్తున్నారు. అధికార బలంతో ఎన్ని కుట్ర రాజకీయాలు చేసినా వైయస్సార్సీపీ సభ్యులు ధైర్యంగా ఎదుర్కొంటారు. హరి వెంకట కుమారి మిగిలిన 11 నెలల పదవీకాలాన్ని కూడా విజయవంతంగా పూర్తి చేసుకుంటారని ధీమాగా చెబుతున్నాను. వైయస్సార్సీపీ సభ్యులు 58 మందికి విప్ జారీ చేస్తున్నాం. దాన్ని ఉల్లంఘించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారికి విన్నవిస్తున్నాం. ఏ అధికారైనా అధికార పార్టీకి తొత్తులుగా పనిచేస్తే వాళ్లందర్నీ న్యాయస్థానం ముందు నిలబెడతాం. అవిశ్వాస తీర్మాన కార్యక్రమాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహిచాలని డిమాండ్ చేస్తున్నాం.

## జిల్లా జడ్జి సాయి కళ్యాణ ని సన్మానించిన బొబ్బిలి న్యాయవాదులు



**బొబ్బిలి, ఏప్రిల్ 16: మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా జడ్జిగా బదిలీ అయిన విజయనగరం జిల్లా జడ్జి బి.సాయికళ్యాణ్ చక్రవర్తిని బొబ్బిలి న్యాయవాదులు సన్మానించారు. బొబ్బిలి కోర్టు లో బుధవారం సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.మోహన్ మురళీకుమార్ మాట్లాడుతూ బొబ్బిలి కోర్టు భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవనం మంజూరుకు జిల్లా జడ్జి కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎస్ జడ్జి దామోదర్, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణశ్రీ, ఏజెఎఫ్సిఎం ఎం.రోహిణిరావు, బార్ జనరల్ సెక్రటరీ కొల్లి సింహాచలం, న్యాయవాదులు ఎం.బెనర్జీ, అమరావు రామకృష్ణ, ఎం.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త న్యాయ చట్టాల మీద ప్రతీ ఒక్కరు పరిపూర్ణ అవగాహన కలిగి వుండాలి

## జిల్లా పోలీస్ అధికారులతో కాన్ఫరెన్స్ హాల్ లో నేర సమీక్ష సమావేశం

## జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవ్ రెడ్డి



పార్వతీపురం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ :కొత్త న్యాయ చట్టాలపై ప్రతీ ఒక్కరికి పరిపూర్ణానంగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి అన్నారు.బుధవారం కాన్ఫరెన్స్ హల్ లో సమావేశం ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, పోలీస్ కాన్ఫరెన్సు హాల్ నందు నెలవారీ నేర సమీక్షా సమావేశము నిర్వహించి పెండింగ్ లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, 174 సి ఆర్, పి సి కేసులు, మిస్సింగ్, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు ఇతర కేసులను సమీక్షించారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా సి సి టి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. అలా అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసులు వ్యక్తుల పూర్తీ సమాచారం తెలుస్తుందని అది అందరికి ఉపయోగపడేలా దోహదం చేస్తుంది అని తెలిపారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ప్రతి పోలీస్ స్టేషన్కు సంభందించిన అధికారులను వారి యొక్క కేసుల వివరాలుసి సి టి ఎన్ ఎస్ లో నమోదు చేసారో లేదో అని అరా తీసారు. సి సి టి ఎన్ ఎస్ లో ముఖ్యంగా గ్రేవ్ కేసు నాన్ గ్రావ్ కేసు లో పార్ట్ 1, పార్ట్ 2 సీడీలు అప్డేట్ గా ఉండేటట్టు చూసు కోవాలి అని, మర్డర్ కేసుల్లో, 174 సి ఆర్, పి సి కేసుల్లో త్వరితగతి న పురోగతి పొందే విధంగా చూసుకుంటూ అబియోగ పత్రాలను వీలైనంత తొందరగా కోర్ట్ లో దాఖలు చేయాలి అని అన్నారు. గంజాయి సేవించే వారి స్థితిని బట్టి మూడు రకాలుగా వర్గీకరించడం జరిగిందని...ఆన్లైన్, ఆఫ్లైన్ సర్వే ద్వారా గంజాయి వినియోగించే వారి వివరాలను బట్టి వారికి కౌన్సిలింగ్ లేదా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని.ప్రతీ స్టేషన్లలో ఈ సర్వే ను ప్రణాళిక బద్దంగా నిర్వహించాలని, ప్రతీ స్టేషన్ కి సర్వేకి సంధించిన క్యూ ఆర్ కోడ్ జెనరేట్ చేసి వాటిని ముఖ్యప్రదేశాలలో అతికించి వాటి గురిండి మహిళా పోలీసు సహాయంతో క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పార్వతీపురం జిల్లా పరిధి లో ఉన్న కాలేజీలలో విద్యార్దులు ర్యాగింగ్ కు పాల్పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. మహిళా సంబంధిత నేరాలపై ప్రత్యేక శ్రద్ధతో దర్యాప్తు జరపాలి, వేసవికాలం లో దొంగతనాలు జరగకుండా చూడాలని, కొత్త న్యాయ చట్టాల మీద అవగాహన కలిగివుండాలని, ఐగాట్ కర్మయోగి రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని నాన్ బెయిలబుల్ వారెంట్లు కు దగ్గరగా ఉండడం వల్ల రాష్ట్రానికి ఎక్కువ మొత్తంలో గంజాయి అక్కడినుంచి వస్తున్నందున రైల్వే, ఆర్పిఎఫ్ ఫోర్స్ తో గాని సమన్వయం ఏర్పాటు చేసుకొని విధులు నిర్వర్తించాలని అన్నారు. ట్రైనింగ్ ఐ జి తో ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడుతూ తదుపరి ఎస్పీ క్రైమ్ మీటింగ్ లో మాట్లాడుతూ ఈ సి ఓ పి ఎస్ పైన అందరు దృష్టి పెట్టాలని ఆల్టర్నేషన్ రిపోర్ట్స్ సరిగాఉందో లేదో చూసుకోవాలని అన్నారు. ఐ టి యాక్ట్ కేసుల్లో కోర్ట్ వారికి అభియోగపత్రం సమర్పించారో లేదో, లేదంటే ఎందుకు వేయలేదు, ఒకవేళ కోర్టు వారు సీసీ నెంబర్ లేదా పి ఆర్ సి ఇవ్వకపోతే, సంబంధిత కోర్టు కానిస్టేబుల్ తో సమన్వయం అయ్యి సీసీ నెంబర్ లేదా పి ఆర్ సి నెంబర్ వచ్చే విధంగా ప్రయత్నం చేయాలి అని తెలియజేశారు.అందరి అధికారులు సీడీ ఫైల్స్ సి టి ఎన్ ఎస్ లో అప్లోడ్ అయిందో లేదో అనేది తప్పనిసరిగా చూసుకోవాలని అలా అయితే మనం కచ్చితంగా సమాచారాన్ని పొందగలం అని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# కేంద్ర బీజేపీ కూటమి సర్కార్ పై కాంగ్రెస్ నిరసన గళం..



విశాఖపట్నం, మేజర్ న్యూస్: మోడీ ప్రభుత్వ రాజకీయ ఒంటెద్దు పోకడలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనకు పిలుపునిచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఈ సందర్భంగా ఏపీసీసీ మరియు ఏఐసిసి ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 11.30 గంటలకు ఎంవీపి కాలనీ ఈడి కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమంలో విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మరాజు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ పాల్గొని ఈడి కార్యాలయం ఎదుట భారీ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగాభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మోడీ ప్రభుత్వం యొక్క తాజా కఠినమైన చర్యలను తీవ్రంగా ఖండించింది జిల్లా కాంగ్రెస్ పార్టీ. నగరంలో గల ఎంవీపి కాలనీ కూడలి వద్ద ఈడి కార్యాలయం వద్ద నిరసన చేపట్టి రోడ్డు పై బైటాయించి ట్రాఫిక్ ను స్తంబింపజేశారు నగర కాంగ్రెస్ నాయకులు.. పరిస్థితి తీవ్రత దృష్ట్యా పోలీసులు అక్కడ చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. ముఖ్యంగా, నేషనల్ హెరాల్డ్‌కు చెందిన ఆస్తులను ఏకపక్షంగా మరియు అన్యాయంగా స్వాధీనం చేసుకోవడం మరియు %వామీ% తో సహా సీనియర్ పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా రాజకీయంగా ప్రేరేపించబడిన ఛార్జ్‌షీట్‌లను దాఖలు చేయడం సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ పైన 1938 లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన నేషనల్ హెరాల్డ్, భారతీయ స్వేచ్ఛా పోరాటంలో కీలక పాత్ర పోషించింది, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా శక్తివంతమైన గొంతుకగా పనిచేసింది. ఇది జస్టిస్, లిబర్టీ మరియు ప్రజాస్వామ్య ఆదర్శాల కోసం, విలువల కోసం ఈ రోజు వరకు భారతీయ జాతీయ కాంగ్రెస్ మార్గనిర్దేశం చేస్తూనే ఉంది. అలా పిలువబడే చర్య సాధారణ చట్టపరమైన విధానం కాదు. ఇది రాష్ట్ర-ప్రాయోజిత నేరం, ఇది చట్ట నియమం-ప్రజాస్వామ్య వ్యతిరేకతను నిశ్శబ్దం చేసే లక్ష్యంతో రాష్ట్ర సంస్థల దుర్వినియోగం. పాలక వెండెట్టా రాజకీయాలను అనుసరించడంలో అన్ని పరిమితులను దాటింది, కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని బెదిరించడానికి మరియు వేధించడానికి పరిశోధనాత్మక సంస్థలను ఉసి గొలుపుతుంది ఇది చాలా దారుణం దీనిని ఖండిస్తున్నాం అన్నారు జిల్లా డీ సి సి ప్రెసిడెంట్ అడ్డాల వెంకట వర్మ రాజు..తక్షణమే మా జాతీయ నాయకులు సోనియాగాంధీ రాహుల్ గాంధీ లపై పెట్టిన ఈడి కేసులను ఉపసంహరించుకోవాలని లేదంటే తీవ్రమైన పరిణామాలు తప్పవని కేంద్రంలో బీజేపీ కూటమి నీ జిల్లా కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో డి సి సి అధ్యక్షుని తో పాటు పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు ,వేగి వెంకటేష్, గాధం మహేష్, ఇతర కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్ మైనార్టీ నాయకులు,వార్డు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



సరుబుజ్జిలి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్

సరుబుజ్జిలి మండల కేంద్రంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు బుధవారం కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్డు నిర్మాణానికి 2.75 లక్షల రూపాయలు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పాటు పశువులు నీళ్ల తాగటానికి దాహార్తి కుండీల ఏర్పాటు పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులు మంజూరుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ కు గ్రామస్తులు ధన్యవాదములు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని అందించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో సిసి రోడ్ల పనులు వేగవంతంగా చేపడుతున్నట్లు తెలియజేశారు. గ్రామాల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు యండ రామారావు, బి. శ్రీనివాసరావు, సిహెచ్ అప్పారావు, ఆర్.శ్రీరాములు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే మూడు నెలల్లో నిరంతరాయ సరఫరాకు 2.86 లక్షల టన్నుల ఇసుక సిద్ధం

## జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విజయనగరం బ్యూరో , ఏప్రిల్ 16 , మేజర్ న్యూస్ :

ప్రస్తుత వేసవి సీజనులో జిల్లాలో నిర్మాణ రంగ అవసరాలకు సరిపడేంతగా నిరంతరాయంగా ఇసుక సరఫరాకు సిద్ధంగా వుందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. వచ్చే మూడు నెలల్లో ప్రభుత్వ గృహనిర్మాణ పథకాల కింద చేపట్టే ఇళ్ల నిర్మాణాలు, ప్రజావసరాల కోసం, ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖల నిర్మాణాల కోసం 2.86 లక్షల ఇసుక సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. జిల్లా స్థాయి ఇసుక సరఫరా కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుతం వివిధ ఇసుక రీచ్‌ల వద్ద అందుబాటులో వున్న ఇసుక, డిపోల వద్ద లభ్యత, కొత్తగా రీచ్ లకు అనుమతి వంటి అంశాలపై చర్చించారజిల్లాలో ప్రస్తుతం వున్న కుసుమూరు, కె.వెంకటాపురం ఇసుక రీచ్‌ల ద్వారా 89 వేల టన్నులు లభ్యమవుతుందని, రేగిడి ఆమదాలవలస మండలంలోని బొడ్డవలస, శ్రీకాకుళం జిల్లా తోటపాలెం వద్ద గల మేడమర్తిలో మరో రెండు ఇసుక తవ్వకాలు చేపట్టేందుకు ఫీజిబిలిటీ రిపోర్టు వున్నందున పది రోజుల్లో అవసరమైన పర్యావరణ అనుమతులు పొంది యీ రెండు పాయింట్ల ద్వారా మరో 1.97 లక్షల టన్నుల ఇసుక అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ గృహనిర్మాణ పథకాలకు 10 వేల టన్నులు, వైద్య కళాశాల నిర్మాణ అవసరాలకు 10 వేల టన్నుల ఇసుకను సరఫరా చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ తదితర ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టే నిర్మాణ పనులకు, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణ పనులకు కూడా అవసరమైన మేరకు ఇసుక సరఫరా చేయాలని సూచించారడెంకాడ, కొత్తవలస, బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో వున్న ఇసుక డిపోల్లో ఒక్కో చోట 50 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరాకు సిద్ధంగా వుంచనున్నట్టు చెప్పారు. ఇసుక అక్రమ రవాణాపై జరిపిన తనిఖీల సందర్భంగా పోలీసులు సీజ్ చేసిన ఇసుకను గృహనిర్మాణ శాఖకు అందజేయాలని అదనపు ఎస్.పి.కి కలెక్టర్ సూచించారుసమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాదవన్, అదనపు ఎస్.పి. సౌమ్యలత, ఆర్.డి.ఓ. కీర్తి, జిల్లా గనులశాఖ అధికారి వెహనరావు, ఉప రవాణా కమిషనర్ మణికుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. సరిత, హౌసింగ్ పి.డి. మురళి, భూగర్భశాఖ డి.డి. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్లో ఆర్.ఎస్ అకాడమీ అత్యుత్తమ ఫలితాలు



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 16 , మేజర్ న్యూస్ :**

విజయనగరంలోని ఆర్ఎస్ అకాడమీ ఇంటర్ ఎంఇసి లో ఉత్తమ ఫలితాలను సాధించింది. ప్రథమ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో ఆర్ఎస్ అకాడమీ విద్యార్థిని విద్యార్థులు అత్యధికమంది ఉత్తీర్ణులయ్యారు. సి ఏ సిఎంఏ కోర్సులలో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకున్న ఆర్ఎస్ అకాడమీలో ఎమ్మెల్సీ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలలోనే అత్యధిక మార్కులను సాధించడం విశేషం. ఈ అకాడమీలో ఎంఈసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎన్ కీర్తి, 1000 మార్కులకు గాను 976 మార్కులు సాధించింది . అలాగే ద్వితీయ సంవత్సరం చదువుతున్న మరో విద్యార్థిని టి లలిత కూడా 970 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాన్ని అందించింది. అలాగే ప్రథమ సంవత్సరం ఎంఈసి గ్రూపులో ఎం సుస్మిత రెడ్డి 500 మార్కులకు గాను 488 మార్కులను సాధించి అత్యుత్తమ స్థానాన్ని పొందింది. ఉత్తమ ఫలితాలు అందించి అత్యుత్తమ మార్కులను పొందిన ఈ విద్యార్థిని విద్యార్థులను ఆర్ఎస్ అకాడమీ సంస్థ డైరెక్టర్ అంట్యాకుల రమేష్, అర్థశాస్త్ర సీనియర్ చాపకుడు హెచ్ లక్ష్మణ్ అభినందించారు.



## అగతుముడి వారి వివాహ మహోత్సవం

పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్16:

కొత్తూరు మండలం కుంటిభద్ర లో అగతముడి వారి వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు .ఆయనతో పాటు కొత్తూరు మండల అధ్యక్షులు బురడా భాస్కరరావుజాన్, కటారి, కార్యకర్తలు పాల్గున్నారు.

## కొరసవాడ గ్రామంలో గొర్రెలలో చిటిక వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 16:

గొర్రెల పెంపకం దారులు ప్రతి ఒక్కరు చిటిక వ్యాధి నివారణ టీకాలు కచ్చితంగా వేయించుకోవాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు చెప్పారు. మండలంలో కొరసవాడ గ్రామంలో జరుగుతున్న చిటిక వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైన చిటిక వ్యాధిని నివారించుకోవడానికి గొర్రెలలో ప్రతి సంవత్సరం ఈ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. ఈనెల 11 వ తారీకు నుండి 30 వ తారీఖు వరకు మండలంలో ఉన్న అన్ని గొర్రెలకు చిటిక వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని చెప్పారు. పాతపట్నం మండలంలో 10,500 టీ కాల లక్ష్యం కాగా ఇప్పటివరకు 1500 గొర్రెలకు టీకాలు వేసినట్లు చెప్పారు. చిటిక వ్యాధి సోకిన గొర్రె వెంటనే చనిపోతుందని, దానివలన గొర్రెల పెంపకం దారులకు ఆర్థిక నష్టం ఎక్కువగా కలుగుతుందని, అందువలన ప్రభుత్వం చేపడుతున్న ఈ టీకాల కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం దారులు అందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొరసవాడ పశు వైద్యాధికారి డాక్టర్ పి. అనిల్ ,సిబ్బంది చినబాబు గొర్రెల పెంపకం దారులు బతకల లక్ష్మీనారాయణ ,పల్ల నరహరి, గురయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గొంప శ్రీజ మెటల్ స్టోన్ క్రషర్ లో ప్రేలుడు పదార్థాలను తనిఖీ చేసిన కొత్తకోట సిఐ



రావికమతం ఏప్రిల్ 16 మేజర్ న్యూస్: మండలంలో గొంప శ్రీజ మెటల్ స్టోన్ క్రషర్ ను బుధవారం కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి కోటేశ్వరరావు తనిఖీ చేశారు. 2014లో పేలుడు పదార్థాలు కు సంబంధించిన లైసెన్సును ఈ క్రషర్ పొందింది. లైసెన్స్ జారీ కి ప్రభుత్వం విధించిన నిబంధనలు, షరతులు ను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వచ్చామని సీఐ కోటేశ్వరరావు చెప్పారు. ఈ సందర్భంగా ప్రేలుడు పదార్థాలు నిల్వచేసిన ప్రాంతంలో ఎటువంటి నివాసాలు లేవని తెలిపారు. నిబంధనల ప్రకారం డిటోనేటర్లు, జిలిటిన్ స్టిక్స్ వేరువేరుగా భద్రపరిచారని కనుగొన్నమన్నారు., ఉరుములు పిడుగులు మెరుపుల నుంచి రక్షణ కల్పించే గదిలో పేలుడు పదార్థాలు భద్రపరిచారని తెలిపారు. లైసెన్స్ లో పేర్కొన్న ప్రాంతంలోనే వ్యాపారం చేస్తున్నారని కూడా సిఐ కోటేశ్వరరావు వివరించారు. ఇతనికిలో రావికమతం ఎస్ ఐ ఎం రఘువర్మ పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

### కూటమి ప్రభుత్వంతోనే గ్రాన్కెట్ పరిశ్రమ అభివృద్ధి
### హర్షం వ్యక్తం చేసిన గ్రానైట్ పరిశ్రమలు యాజమాన్యాలు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్: ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కన్సిడరేషన్ ఫీజులు తొలగిస్తామని చెప్పి ఆ మాటను నిలబెట్టుకుందనీ గ్రానైట్ యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేశాయి. కూటమి ప్రభుత్వంతోనే గ్రాన్కెట్ పరిశ్రమ అభివృద్ధి చెందనుందని ఆ పరిశ్రమల సంఘం ప్రతినిధులు, నిమ్మాడ సర్పంచ్ కింజరాపు సురేష్, దుర్గా గ్రాన్కెట్స్ యజమాని చౌదరి, గోపి తదితరులు అన్నారు. బుధవారం మండలం నిమ్మాడ కూడలిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌరవిమానాయాల శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు, వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులతో కూడిన నాయకుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కూటమి ప్రభుత్వం కోవిడ్%-%19 ఖర్చుల నిమిత్తం సీనరీస్ చార్జీలతోపాటు పెంచిన వంధశాతం కన్సడరేషన్ పన్నులు పూర్తిగా ఎత్తివేశారు. కొత్తలీజులకు 20 ఏళ్ళ నుంచి 30 ఏళ్ళకు, రెన్యూవల్స్కు 15 నుంచి 20 ఏళ్ళకు పెంచడంతో గ్రాన్కెట్ యాజమాన్యాలకు ఊరట లభించిందని గ్రాన్కెట్ యాజమాన్యం అనందం వ్యక్తం చేశారు. అంతకు



ముందు స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించి పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద బమ్మిడి మాజీ సర్పంచ్ శిమ్మ నారాయణరావు, గ్రాన్కెట్ పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

## కన్న కూతురిపై తండ్రి అత్యాచారం

భీమునిపట్నం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ : మద్యం మత్తులో కన్న కూతురిపై తండ్రి అత్యాచారం చేసిన సంఘటన తగరపువలస లో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం విశాఖ ఫిషింగ్ యార్డ్ ప్రాంతానికి చెందిన అప్పన్న తన కూతుర్ని తగరపువలస తీసుకొని వచ్చాడు. మంగళవారం అర్ధరాత్రి మద్యం మత్తులో అభం శుభం తెలియని తన కన్న కూతురిపై తగరపువలస పాత కృష్ణ కాలేజీ ఎదురు గా ఉన్న షాపు వద్ద అత్యాచారం చేశాడు. స్థానికులు అడ్డుకొని నిందితుడిని భీమిలి పోలీసులకు అప్పగించారు. నిందితుడని అక్కడి నుండి దిశా పోలీస్ స్టేషన్ కు తరలించారు. చికిత్స నిమిత్తం విశాఖ కె. జి. హెచ్. కు తరలించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం చెక్కులు పంపిణీ చేసిన హోం మంత్రి అనిత



నర్సీపట్నం, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్, : కోటవురట్ల మండలం కైలాసపట్నం విజయలక్ష్మి ఫైర్ వర్క్స్ బాణాసంచా తయారీ కేంద్రంలో ఆదివారం జరిగిన ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ 15 లక్షల ఆర్థిక సాయం చెక్కులను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత బుధవారం పంపిణీ చేశారు. రాజుపేట, చౌడువాడ, కైలాసపట్నం గ్రామాల్లోని మృతుల గృహాలకు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారితో మాట్లాడి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు . ఈ ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి ధైర్యం చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం ప్రకటించిందని ఆమె తెలిపారు.

## అపార్ట్మెంట్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



భీమునిపట్నం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తగరపువలస సంగివలసలో గల కళ్యాన్స్ కృష్ణ రెసిడెన్సీ 2 అపార్ట్మెంట్ నందు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహించడమైనది. గ్యాస్ సిలిండర్ మంటల్లో ఉంటే ఎలా ఆపాలి ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ కార్యక్రమాల్లో ఫైర్ ఆఫీసర్ జి. శ్రీనివాసరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో
## గజ్జెపూజ మహోత్సవం



నర్సీపట్నం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ : నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం అమృతేశ్వర నృత్య అకాడమీ విద్యార్థులకు గజ్జె పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ నాట్యాచార్యులు ధనం మాస్టర్ హాజరయ్యారు. నృత్య అకాడమీ శిక్షకురాలు ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అకాడమీకి చెందిన చిన్నారులు శాస్త్రీయ నృత్యాలతో అలరించారు. నృత్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ముఖ్య అతిథి ధనం మాస్టారు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లెల వీరబాబు, చిన్నారుల తల్లిదండ్రులు, పలువురు కళాభిమానులు పాల్గొన్నారు.

### ఐ టి సి పొగాకు కంపెనీవారు
## కొనుగోలు కేంద్రం ప్రారంభం



గొలుగొండ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో చోద్యం గ్రామ ఐ టి సి పొగాకు కంపెనీవారు కొనుగోలు కేంద్రం ప్రారంభించారు పొగాకు నాణ్యత బట్టి రేటు నిర్ణయిస్తాము అని మేనేజర్ పి తారికేశ్వరరావు చెప్పినారు మరియు పొగాకు గ్రేడ్ వన్ 155 రూపాయలు చొప్పునగ్రేడ్ 2 145 రూపాయలు చొప్పున గ్రేడ్ 3 140 రూపాయలు చొప్పున రేటు నిర్ణయించినట్లు కంపెనీ మేనేజర్ తెలుపగా రైతులు అందుకు సంతోషించి కొనుగోలు కేంద్రమునకు సుమారు 100 మంది రైతులు 400 పొగాకు పేర్లను తీసుకొని వచ్చి కాటా వేసి కంపెనీ వారికి అప్పజెప్పిన మూడు రోజు ల్లో రైతుల ఖాతాలో డబ్బులను జమ చేయడం జరిగినది కంపెనీ మేనేజర్ పి తారకేశ్వరరావు రైతులకు తెలియపరిచారు

# మండల అభివృద్ధికి కృషి చేద్దాం

### -అధికారులు బాధ్యతతో పని చేయాలి

### -మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్

మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తమ్మినేని శారద అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలపై అజెండాను నిర్వహించారు. ఉపాధి హామీ పథకంపై చర్చ సందర్భంగా ఏపీఓ లక్ష్మీనరసమ్మ సమాధానమిస్తుండగా గోకుల షెడ్లు నిర్మాణాల కోసం రైతులు ఎంత మంది దరఖాస్తు చేసినా ఇవ్వాలని, గొర్రెలు పెంపకం దారులకు, కోళ్ల పెంపకం దారులకు షెడ్లు మంజూరు చేయాలని సూచించారు. ఎన్ని అయినా ప్రభుత్వం నుండి మంజూరు చేయించి నిధులు తెప్పించే బాధ్యత తనదని ఇందులో పార్టీలకు అతీతంగా పథకాలు అందవ్వాలని ఆదేశించారు. గ్రామాల్లో జరుగుతున్న సిమెంట్ రోడ్లు కాలువల నిర్మాణాల ప్రగతిపై సచివాలయ కార్యదర్శి, ఇంజనీరింగ్ సిబ్బందిని ప్రశ్నించగా సిబ్బంది సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది గ్రామాల్లో పర్యటించడం లేదని సమస్యలు తెలుసుకోవడం లేదని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోవాలని పదేపదే చెబుతున్న చాలామంది ఉద్యోగుల్లో అలసత్వం విడనాడటం లేదని ఇలా అయితే అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. సచివాలయ సిబ్బందిపై ఫిర్యాదులు అందితే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు హెచ్చరించారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు




నిర్వహించాలని గ్రామ సభలో తీర్మానాలు అభివృద్ధి పనులకు ఆథరైజేషన్ అన్నారు. బిసి సంక్షేమ శాఖ పై చర్చ సందర్భంగా ఆ శాఖ సహాయ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రమౌళి బీసీ సంక్షేమ ప్రగతిని వివరించారు. మండలంలో బీసీలు అధికంగా ఉన్నారని కార్పొరేషన్ రుణాల యూనిట్లు సంఖ్య తగ్గించారని కొంతమంది ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు. గత ఏడాది పూర్తిస్థాయి బడ్జెట్ లేనందున శాఖల వారీగా నిధులు కేటాయింపు జరగకపోవడమే కార్పొరేషన్ రుణాలకు యూనిట్లు తక్కువగా మంజూరు చేశారని చెప్పారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బిసి కార్పొరేషన్ కు బడ్జెట్లో 6000 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని జులై నాటికి పూర్తిస్థాయిలో యూనిట్లు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. పంచాయతీ లకు 15 ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వం 1200 కోట్ల రూపాయలు జమ చేసిందన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. ప్రతి ఇంటికి డస్ట్ బిన్స్ అందించి తడి చెత్త పొడి చెత్త సేకరించాలని ఆదేశించారు. గ్రామాల ముఖ్య కూడళ్ళు వద్ద పెద్ద డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఆమదాలవలస ఇంచార్జ్ ఎంపీడీవో గా వాసుదేవరావు



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ ఆమదాలవలస మండల పరిషత్ కార్యాలయం ఇంచార్జ్ ఎంపీడీవో గా ఎస్.వాసుదేవరావు నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో రోణంకి వెంకట్రావు వ్యక్తిగత పనుల నిమిత్తం ఈనెల 30వ తేదీ వరకు సెలవు పెట్టడంతో ఆ స్థానాన్ని కార్యాలయ ఏవోగా పనిచేస్తున్న వాసుదేవరాలకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు జడ్పీ సీఈఓ నుంచి బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు.

## విద్యుత్తు ఎల్పిజి గ్యాస్ ప్రమాదాల పై జాగ్రత్తలు




రణస్థలం, ఏప్రిల్ 17,మేజర్ న్యూస్:ఫైర్ వారోత్సవాలలో భాగం గా బుధవారం రణస్థలం మండలం, జై.ర్ పురం నందు లక్ష్మినగర్ లో లంక షేమలరావు అపార్ట్మెంట్ వద్ద చుట్టూ పక్కల అపార్ట్మెంట్ వారితో కలిసి గృహముల యందు జరిగే ఎలక్ట్రికల్, ఎల్ పి జి మరియు దీపం కారణాల వలన జరిగే అగ్నిప్రమాదలకు ముందుగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి మరియు ప్రమాదం జరిగినతరువాత ఎటువంటి నివారణ చర్యలు పాటించాలి ముఖ్యం గా ఎల్ పి జి సేఫ్టీ గురించి ప్రజలకు తెలియపరచి వారితో డెమో చేసి వారిలో ఫైర్ అండ్ సేఫ్టీ పై అవగాహనా కల్పించి చివరగా రణస్థలం అగ్నిమపాక సిబ్బంది స్కూల్ సేఫ్టీ మరియు హౌస్ హెూల్డ్ సేఫ్టీ నకు సంబందించిన కరపత్రాలను పంపిణి చేసి అక్కడున్న వారికీ వాటి గురించి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రణస్థలం అగ్నిమాపక అధికారి పైలా అశోక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి

### మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు.

పలాస,ఏప్రిల్ 16,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పారిశుధ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ రామారావు సూచించారు.పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో బుధవారం ఆయన పలు ప్రాంతాలు అనగా కేటీ రోడ్డు,పాత జాతీయ రహదారి,అన్న క్యాంటీన్ రోడ్డు ఉదయపురం,గొడగుల వీధి తదితర ప్రాంతాలలో శానిటేషను ను పరిశీలించి,మెరుగైన శానిటేషను కొరకు సిబ్బంది కి తగు సూచనలు ఇచ్చారు.బిల్డింగ్ కట్టడాలపై,లే అవుట్లు పై వచ్చిన ఫిర్యాదుల పై ఆయా బిల్డింగ్ లను,లే అవుట్లను స్వయంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా కమీషనర్ రామారావు మాట్లాడుతూ జంట పట్టణాలలో ఇప్పటికే ప్రభుత్వం అనాధ రైజుడు లే అవుట్లుగా ప్రకటించిన ప్రాంతాలలో స్థలాలను కొనుగోలు చేయవద్దని,కొనుగోలు చేసేముందు పూర్తి వివరాలు తెలుసు కోవాలని విజ్ఞప్తి చేశారు.నిర్మాణం లో ఉన్న బిల్డింగ్ లకు ప్రభుత్వ నిభందనలు మేరకు మునిసిపల్ యాక్ట్ ప్రకారం అన్ని అనుమతులు తీసుకోకుండా నిర్మానాలను కొనసాగించ వద్దని కోరారు.ఈ నిర్మాణాలకు సంబందించిన పలు కేసులు న్యాయ స్థానము లలో



పెండింగు లో ఉన్నందున ఆ కేసులను త్వరిత గతిన పరిష్కరించుకోవాలని కోరారు.అలాగే పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో తాగునీటి ఎద్దడి నివారణకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జలజీవన్ మిషన్ (ఉద్దానం ప్రాజెక్ట్)నుంచి రాబోయే త్రాగునీటి సరఫరా కొరకు ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ ల నిర్మాణంలో భాగంగా అక్కుపల్లి జంక్షన్ వద్ద పైప్ లైన్ల నిర్మాణానికి ఆటంకంగా ఉన్న,తాత్కాలిక ఆక్రమణదారులను అక్కడ నుంచి తొలగించేందుకు వారితో కమిషనర్ రామారావు చర్చించారు.ల

# ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలి.

### పలాస తహశీల్దార్ ను కోరిన తెదేపా నేతలు.



పలాస,ఏప్రిల్ 16,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి 31వ వార్డులలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని స్థానిక తెలుగు దేశం పార్టీ నేతలు డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం పలాస తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి కి వినతి పత్రాన్ని అందజేసారు.అనంతరం తెదేపా పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు మాట్లాడుతూ సూదికొండ ఏరియా పురుషోత్త పురం సర్వే నెంబరు 346 లో సచివాలయం వెనుక భాగం సుమారు 80 సెంట్లు ప్రభుత్వ భూమి అవార్డు కౌన్సిలరు ప్రతినిధి శిష్టు గోపి ఆధ్వర్యంలో ఆక్రమణకు గురైందని గుర్తించామని అన్నారు.దీనిని ప్రభుత్వ పరం చేయాలని కోరారు.అదేవిధంగా మున్సిపాలిటీ వ్యాప్తంగా చెరువులు,కాలువలు ,స్మశానాలు, వరద బట్టీలు కూడా ఆక్రమణలకు గురయ్యాయని వీటిపై దర్యాప్తు చేయాలని తహసీల్దార్ ను కోరారు.వినతి పత్రాన్ని అందజేసిన వారిలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు,లొడగల కామేశ్వరరావు,గాలి కృష్ణారావు,బడ్డ నాగరాజు,కొండే నరసింహ,శ్రీకాంత్, మలి పెద్ద నరేంద్ర కుమార్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

# పిఎండిఎస్ ద్వారా అధిక లాభాలు.



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 16:

ప్రీ మాన్సున్ డ్రై సోయింగ్ పద్ధతి ద్వారా రైతులు నిరంతర పంట అధిక దిగుబడిని, లాభాలు పొందవచ్చని రైతు సాధికార సంస్థ ఈవీసీటీ విజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద అడిషనల్ డీపీఎం ధనుంజయరావు ఆధ్వర్యంలో బుధవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ కలిసి వాల్ల సొంత పొలంలో పండించిన విత్తనాలను మండలం మొత్తం రైతులతో సమన్వయం అయ్యి విత్తనాలను సేకరించుకుని వాల గ్రామంలో రైతులు వద్ద విత్తనాలు కలుపుకొని పీఎండీఎస్ వేయించడానికి కిట్లు తయారు చేశారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ... ఈ విత్తనాలు భూమిలో చల్లడం ద్వారా 365 రోజులు భూమి పచ్చదనంగా ఉండడమే కాక ఆదాయాన్ని ఇచ్చే పలు రకాల పంటలను పండించుకుని రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చని, భూమిలో కార్బన్, నత్రజని శాతం పెరిగి నేల సారవంతంగా చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి గ్రామంలో రైతులు మొత్తం పీఎండీఎస్ 100% రైతులు అందరూ ద్వారా వేయించాలి అని శ్రీకాకుళం జిల్లా డిపిఎం పూజారి సత్యనారాయణ అన్నారు. ఈ సమావేశంలో ఎంఎంటి ఎల్,ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సహకారం మరువలేనిది.




సీతంపేట.. ఏప్రిల్.. 16

.రాష్ట్రము లో జర్నలిస్టుల సంక్షేమానికి తాను నిరంతరం తన వంతుగా కృషి చేయడం జరుగుతుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, నేవల్ డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అన్నారు. ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో గంట్ల శ్రీనుబాబు పుట్టినరోజు వేడుకలను ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తాను జర్నలిస్టుగా కేరీర్ ప్రారంభించి 28 ఏళ్లు పూర్తి చేసుకున్నానని అయితే ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎంతోమంది జర్నలిస్టులు తనకు మరువలేని సహకారం అందించారన్నారు. సమాజంలో అందరూ బాగుండాలి అనే లక్ష్యంతో ముందుకు సాగే తాను అందులో జర్నలిస్టులు సంక్షేమము కోసమే ఎక్కువ గా ఆలోచించడం జరుగుతుందన్నారు. తన పరిధి మేరకు ఇతరులకు ఎంతో కొంత సహాయం చేయడం క్రమేపి అలవాటుగా మారింది న్నారు. సాయంచేసే విషయం లో కుల మతాలకు, పదవులకు, యూనియన్లకు సంబంధం లేదని చెప్పుకొచ్చారు. భవిష్యత్ లో కూడా అదే రీతిన తన సేవలు కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కొండ రాజీవ్ గాంధీ,నావెల్ డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కార్యదర్శి విజనగిరి భాస్కరరావు, సీనియర్ పాత్రికేయులు తదితరులు మాట్లాడుతూ నిస్వార్థ సేవలకు ప్రతిరూపంగా శ్రీనుబాబుని వీరంతా అభివర్ణించారు. డాక్ యార్డ్ సామాజిక భవనంలో ఒక అంతస్తు నిర్మించి ఉద్యోగులు కు ఇవ్వడం ఆయన సేవలకు నిదర్శనమన్నారు. అలాగే కరోనా లో సైతం సుమారు 26 లక్షలు వెచ్చించి జర్నలిస్టులకు,నిరుపేద లకు, అనాథ ఆశ్రమంలకు నిత్యవసర వస్తువులు, ఇతర ఆహారం సామాగ్రి అందజేయడం కూడా అభినందనీయమన్నారు. అలాగే పలు ఆలయాల కు ఎన్నో రూపాల్లో విరాళాలు అందించారన్నారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ కార్యదర్శి జి శ్రీనివాసరావు,బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి లు జగన్ మోహన్, కె. శ్రీనివాస్ రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ దవళేశ్వరపు రవి కుమార్, ఉపాధ్యక్షులు బందారు శివ ప్రసాద్,రామ కృష్ణ, కృష్ణ మూర్తి నాయుడు, శేషు, కడలి ప్రసాద్,రంగ సీనియర్ పాత్రికేయులు ఆర్. నాగరాజు పట్నాయక్, కిల్లి ప్రకాష్ రావు, మళ్ల దేవ త్రినాద్,సమాచార్ శర్మ,ఇస్మాయిల్, రాజశేఖర్, రమేష్,బొబ్బర ప్రసాద్ గాజుల ప్రసాద్ తదితరులు మాట్లాడారు..ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## స్మార్ట్ టీవీ, రెండు ల్యాప్‌టాప్‌లు పాఠశాలకు వితరణ




కోటబొమ్మాళి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్: కోటబొమ్మాళి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పి. అరుణకుమారి బుధవారం ఒక స్మార్ట్ టీవీ, రెండు ల్యాప్‌టాప్‌లను పాఠశాల పధానోపాధ్యాయుడు డి. గోవిందరావుకు అందజేశారు. ఉత్తరాంధ్ర యూనిట్‌గా తీసుకొని సమగ్ర శిక్ష, అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ వారు అందించిన కంప్యూటేషనల్ థింకింగ్ అండ్ కోడిరగ్ కోర్సుల్లో అత్యుత్తమ ప్రాజెక్టు సమర్పించి అగ్రత్రయంలో స్థానం పొందినందుకు సాంఘిక శాస్త్ర అధ్యాపకురాలు పి అరుణకుమారి వారు డిజిటల్ స్మార్ట్ టీవీ, రెండు డెల్ కంపెనీ ల్యాప్ టాప్‌లు, ఒక అలెక్సా పరికరంలు బహుమతులు అందజేశారు. వాటిని పేద పిల్లల ఉన్నతి కోసం వాడుటకు పాఠశాలకు అమె అందజేసారు. వీటి సహాయంతో గ్రామీణ పిల్లలు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ బడిలో విద్యార్థులును చేర్పిద్దాం

**యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి గొండు నారాయణ రావు...**



కోటబొమ్మాళి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని మండలం దంత గ్రామంలో బుధవారం జిల్లా యుటీఎఫ్ కార్యదర్శి, దంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొండు నారాయణ రావు పిలుపునిచ్చారు. బడి ఈడు గల బాల బాలికలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, మీ పిల్లలను మన పాఠశాలలో చేర్పించి చక్కని విద్యకు మమ్మల్నే భాద్యులు చేయండి అని గ్రామంలో తల్లిదండ్రులను కలిసి గ్రామ ప్రభుత్వ పాఠశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరానికి 1వ తరగతిలో విద్యార్థులను అడ్మిషన్‌లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు వద్దనుకునేవారు ఊయలలో వేయండి..



నరసన్నపేట ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ :పిల్లలు వద్దనుకునేవారు సామాజిక ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఊయలలో వెయ్యాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. ఈ రోజు నరసన్నపేట ఏరియా హాస్పిటల్ లో ఊయల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవాంచిత గర్భం దాల్చేవారు, అక్రమ రీతిలో గర్భం వచ్చేవారు వారి పిల్లలను చెతకుప్పల్లో పెంటకుప్పల్లో వేయొద్దని సూచించారు. ఇటువంటి పిల్లలని చట్ట ప్రకారం దత్తత ఇవ్వటం జరుగుతుందని స్పష్టం చేశారు. బాలింతలకు బ్రెడ్, పండ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,ఇతర ప్రజాప్రతినిధులు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## .అగ్ని ప్రమాదాల వల్ల జరిగే నష్టాలపై ప్రజలను ఆకట్టుకున్న ఫైర్ మాక్ డ్రిల్

**నర్సీపట్నం అగ్నిమాపక అధికారి అప్పలస్వామి**



నర్సీపట్నం, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ : అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచడానికి, అగ్ని ప్రమాదాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించడానికి ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నామని నర్సీపట్నం అగ్నిమాపక కేంద్రం అధికారి అప్పలస్వామి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన బుధవారం శ్రీ కన్య సినీ మాక్స్ లో అగ్ని ప్రమాద నివారణలపై ఆయన సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, ఫైర్ స్టేషన్ సిబ్బందితో కలిసి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుకోకుండా అగ్నిప్రమాదం సంప్రదిస్తే ఏ రీతిగా మంటలను అదుపు చేయాలో సిబ్బందితో కలిసి మాక్ డ్రిల్ చేసి చూపించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలను ఆయన వివరించారు. థియేటర్ సిబ్బందికి అగ్నిమాపక నిరోధక సాధనాలు ఏ విధంగా వినియోగించాలో శిక్షణ ఇచ్చారు. ఇదిలా ఉండగా మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో అగ్నిమాపక సిబ్బంది నిర్వహించిన అగ్నిమాపక సాధనాలతో చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రయాణికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి ( ఎస్ ఎఫ్ ఓ ) అప్పలస్వామి మాట్లాడుతూ, ఈనెల 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అపార్ట్మెంట్ లలో నివసిస్తున్న ప్రజలు ఖచ్చితంగా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. కమర్షియల్ కాంప్లెక్స్ లలో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా సంబంధిత దుకాణ యజమానులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే 100 నంబర్ కు ఫోన్ చేసి తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి చూపకుంటే ఉద్యమం

**సిపిఎం నేత అప్పలనరస హెచ్చరిక**




అరకులోయ,ఏప్రిల్ 16,మేజర్ న్యూస్: ఉన్నత విద్యాభ్యాసం చేసి ఉద్యోగాలు లేక ఇళ్లల్లో ఖాళీగా ఉన్న నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు ఉపాధి చూపకపోతే ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి పాచిపెంట. అప్పలనరస హెచ్చరించారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవనోపాధి లేక అర్థాకలితో అలమటిస్తున్న నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులను కూటమి ప్రభుత్వం ఆదుకోకపోతే ఆందోళన చేపడుతామన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార సభలో చంద్రబాబు నాయుడు ఉపాధి కల్పనపై చేసిన వాగ్దానంతో ఆనందంగా ఉన్న యువతకు ఉపాధి కల్పించకుండా ప్రభుత్వం మోసం చేస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఆదివాసి నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించడంలో భాగంగా మెగా డీఎస్సీ తో పాటు ఆదివాసి స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా జీవో నెంబరు 3ను పునరుద్ధరించి గిరిజనులకు నూటికి నూరు శాతం ఉద్యోగ అవకాశాలు లభించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలోని వేలాదిమంది నిరుద్యోగ యువత అప్పుల పాలై మైదాన ప్రాంతాల్లో ఫీజులు చెల్లించి కోచింగ్ తీసుకుంటున్నారని, అటువంటి వారి కోసం స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్న విషయాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించి ఆ దిశగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విషయమై అశ్రద్ధ చేస్తున్నట్లు తెలుస్తోందని,గిరిజన ప్రాంతంలో నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పించకుండానే ఈ ప్రాంతంలోని సహజ సంపదను కొల్లగొట్టడానికి కూటమి ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తుందని ఆయన విమర్శించారు.ఈ తరహా ప్రయత్నాలను విడనాడకపోతే కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాచిపెంట.అప్పలనరస పేర్కొన్నారు.విలేకరుల సమావేశంలో సిపిఎం మండల శాఖ నాయకులు,కార్యవర్గ సభ్యులు పొద్దు.బాలదేవ్, కిండంగి.రామారావు,జన్ని. భగత్ రాం తదితరులు పాల్గొన్నారు.

# కామేశ్వరి పెట్రోల్ బంక్ లో ఆర్డీవో తనిఖీ...

- వాహనాలు ఉచిత గాలి ఎక్కడ?
- పరిసరాల అపరిశుభ్రతపై ఆగ్రహం.

నరసన్నపేట ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ : నరసన్నపేట పాత బస్టాండ్ శివాలయం ఎదురుగా ఉన్న కామేశ్వరి ఎంటర్ప్రైజెస్ ఐఓసీఎల్ పెట్రోల్ బంకును బుధవారం శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్రోల్ డీజిల్ నాణ్యతను పరిశీలించిన ఆర్డీవో సంతృప్తి వ్యక్తం చేశారు. పలు రికార్డులను పరిశీలించి బంకు నిర్వాహణలో గల లోపాలను ప్రశ్నించారు. వినియోగదారులకు అందించవలసిన పలు రకాల సేవలలో లోపాలపై పెట్రోల్ బంక్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్ ధరలు తెలిపే డిస్ప్లే బోర్డులు ఏర్పాటు, వినియోగదారులకు మరుగుదొడ్ల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండడం, సురక్షిత త్రాగునీరు అందుబాటులో లేకపోవడం, వాహనాలకు ఉచిత గాలి అందించే యంత్రాలు లేకపోవడం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం, పెట్రోల్ బంక్ పరిసరాలలో వాణిజ్య అవసరాలకు వినియోగించడంపై బంకు యాజమాన్యాన్ని హెచ్చరించారు. మరోసారి తనిఖీలు నిర్వహిస్తామని అప్పటికి ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని బంకు యాజమాన్యాన్ని ఆదేశించారు. తనిఖీల రికార్డులో పై విషయాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెల తనిఖీలలో భాగంగా స్థానిక కామేశ్వరి ఎంటర్ప్రైజెస్ ఐఓసీఎల్ బంకును



తనిఖీ చేయడం జరిగిందని, బంకులో పలు రకాల లోపాలు గుర్తించామని, సంపూర్ణ స్థాయిలో మరోసారి తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ తనిఖీలలో స్థానిక డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణ, టాస్క్ ఫోర్స్ డిటి సుధారాణి, ఆర్ డి ఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. నరసన్నపేట బంకులపై పలు ఆరోపణలు: నరసన్నపేట లో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకులలో వినియోగదారులకు పలు రకాల మోసాలు జరుగుతున్నాయని వినియోగదారుల వాపోతున్నారు. నాణ్యతలేని పెట్రోల్ డీజిల్ ( కల్తీ పెట్రోల్ డీజిల్ ), కొలతలలో తేడాలు, వినియోగదారులకు అందిస్తున్న సేవలలో లోపాలు ఉన్నప్పటికీ పలుమార్లు జరుగుతున్న మోసాలపై ఆందోళనలు చేసినప్పటికీ పెట్రోల్ నాణ్యత కొలతల ప్రమాణాలలో ఎటువంటి తేడాలు (మార్పులు) లేవని అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే ఎన్నో లోపాలు బయటపడతాయని, వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చిన్నబడం చెరువు ఆక్రమణలపై

# చర్యలు తీసుకోవాలి

పలాస మున్సిపల్ కమిషనర్ ను కోరిన గ్రామస్తులు.



పలాస,ఏప్రిల్ 16,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం 7 వ వార్డు చిన్నబడం గ్రామానికి చెందిన ఉదయసాగరం (పెద్ద చెరువు) ఆక్రమణలకు గురైందని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావుకు గ్రామస్తులు కోరారు. ఈ మేరకు పలాసలోగల పురపాలక సంఘ కార్యాలయ భవనంలో బుధవారం కమిషనర్ రామారావుకు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సర్వే నెంబరు 136/1 లో సుమారు 50 ఎకరాల చెరువు ఉందని, అది ఇటీవల కాలంలో ఆక్రమణలకు గురైందని అన్నారు.అలాగే పాత బస్టాండ్ జాతీయ రహదారి ప్రక్కన గల అమర్ డైట్ కళాశాల వద్ద గల అక్రమ లేఅవుట్ లో ప్రభుత్వానికి చెందిన రహదారి కూడా ఆక్రమణలకు గురైందని అన్నారు.పెసరపాడుకు వెళ్లే రహదారి కూడా ఆక్రమణలకు గురైందని అన్నారు.పెసరపాడు కు వెళ్లే దారిలో నర్సిపురం కాలనీ రహదారి ఆక్రమించి మూడు అంతస్తుల భవనం నిర్మాణం జరిగిందని ఆ భవనం ప్రభుత్వ రహదారి అని అన్నారు.అలాగే నర్సిపురం రైల్వే ట్రాక్ కు ఆనుకొని ఉన్న సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలో గల బేసబంధ చెరువు కూడా ఆక్రమణకు గురైందని వీటన్నింటిపై క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరిపి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆక్రమణదారులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో తెదేపా నేతలు లొడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు,టంకాల రవిశంకర్ గుప్త,సప్ప నవీన్ తదితరులు ఉన్నారు.

## డాక్టర్.కుమార్ నాయక్ కు కందుకూరి అవార్డు.



పలాస,ఏప్రిల్ 16,మేజర్ న్యూస్.తెలుగు నాటక రంగ దినోత్సవం ఏప్రిల్ 16 సందర్భముగా నాటక రంగంలో విశేష సేవలు అందించిన,నిష్ణాతులైన కళాకారులకు ఏ.పీ. ప్రభుత్వం అవార్డులు ప్రధానం చేసింది.విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల 16 న పలాస కు చెందిన కళాకారుడు,సినీ నటుడు డాక్టర్.కుమార్ నాయక్ “పదివేల రూపాయల నగదు, ప్రశంసాపత్రం,ప్రయాణ చార్జీలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,సాంస్కృతిక,సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్,మేనేజింగ్ డైరెక్టర్ నాటక అభివృద్ధి సంస్థ హిమాంశు శుక్ల( ఐ.ఏ.ఎస్.)ఎన్.టి.ఆర్.జిల్లా కలెక్టర్ డాక్టర్.జి. లక్ష్మి ,(ఐ.ఏ.ఎస్)చేతుల మీదు గా అందుకున్నారు.నటుడిగా,దర్శకుడుగా, సందర్భోచిత రచయితగా,వ్యాఖ్యాతగా,న్యాయ నిర్ణేతగా నాటక రంగానికి సేవలు అందిస్తున్నందుకు గాను ఈ అవార్డు ను కుమార్ నాయక్ అందుకున్నారు.

## నిర్వాసిత గ్రామాల్లో ఎమ్మెల్యే ఎంజీఆర్



మెళియాపుట్టి. ఏప్రిల్ 16. మేజర్ న్యూస్...

మెళియాపుట్టి మండలం మహేంద్ర తనయ ఆఫ్షోర్ నిర్వాసిత గ్రామాలైన సవర చీపురుపల్లి, సవర దాసుపురం, అర్చనాపురం తదితర గ్రామాల్లో బుధవారం టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి తో కలిసి పాతపట్నం ఎమ్మెల్యే ,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు పర్యటించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, ప్రతి నిర్వాశిత కుటుంబానికి ప్యాకేజీ ప్రభుత్వం అందించి ఆదుకుంటుందన్నారు. గత పాలకులు నిర్వాసితుల సమస్యలు గాలికి వదిలేసారు అన్నారు. అలాగే ఆఫ్ షోర్ ప్రాజెక్ట్ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు తాగు ,సాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. నిర్వాసితుల సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే ఎంజీఆర్ భరోసా ఇచ్చారు..ఆయనతోపాటు అధికారులు, కూటమి నాయకులు నిర్వాసితులు, తదితరులు ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న

## పశువులు పట్టుకున్న పోలీసులు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్: మండలం నారాయణవలస గ్రామ సమీపం నుంచి లారీలో 13 ఆవులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తన సిబ్బందిలో కలిసి బుధవారం మాటువేసి వాటిని పట్టుకున్నారు. పట్టుకున్న వాటిలో 12 మగ దూడలు, ఒక ఆవు ఉందని, వీటిని విజయనగరం జిల్లా కొత్తవలస గోశాలకు తరలించామని ఎస్ఐ తెలిపారు. ఆవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణయే ధ్యేయం.



నరసన్నపేట ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలను పరిపుష్టి చేసేందుకు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ మనుగడకు మనుగడ ధ్యేయంగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని పిలుపునిస్తూ యుటిఎఫ్ కార్యాచరణతో ముందుకు వెళుతుంది.ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు మడమ తిప్పని పోరాటాలు చేయడమే కాకుండా సామాజిక బాధ్యత గా “ప్రభుత్వ బడి” ని కాపాడుకొనేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక తో ముందుకు సాగుతున్న సంఘం “ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(%ఖఖళీ%) నరసన్నపేట లో జరిగిన ప్రాంతీయ సమావేశంలో “ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పిద్దాం ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దాం” అనే నినాదంతో కరపత్రాలు ఆవిష్కరించిన యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ మూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దమయంతి . అనంతరం నరసన్నపేట మండల శాఖ అధ్యక్షుడు టి సుధీర్ అధ్యక్షత న జరిగిన సమావేశంలో పెద్ద ఎత్తున హాజరైన నరసన్నపేట, పోలాకి, జలుమూరు మండల యూటీఎఫ్ శ్రేణులుబాడాన రాజు, కె. ఆదినారాయణ, టి. సుధీర్ కుమార్, పి ఉమాభాస్కర్, ఎస్ రాజేష్, మూల రమణ,కె రాజారావు, నక్క అప్పయ్య,మెండ వైకుంఠ రావు సునీల్ గౌతమ్, యు. వసుదేవరావు, తిరుమలరావు, శ్యామలరావు తదితరులు తో బాటు 30 మంది వరకు హాజరయ్యారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే నా ఎజెండా

- ప్రజాదర్బార్లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట ఏప్రిల్ 16 మేజర్ న్యూస్:ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే నా ఎజెండా అని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు.కత్తిరివానిపేట క్యాంప్కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు.ప్రజలు వినతుల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఫోన్లో ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. నరసన్నపేట నియోజవర్గంలో ఉన్న ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వాళ్ళు విన్నవించిన ప్రతి సమస్యను తక్షణ పురస్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే పింఛన్లు, ఇల్లు, రోడ్లు, భూసమస్యలు తదితర పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన ..



నరసన్నపేట ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నరసన్నపేట పట్టణంలోని ఇందిరానగర్ సూర్య డలైట్స్ అపార్ట్మెంట్స్ లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన నరసన్నపేట అగ్నిమాపక శాఖ పోలీసులు. సూర్య డెలైట్స్ అపార్ట్మెంట్ లో అపార్ట్మెంట్ వాసులకి అగ్ని ప్రమాదాలు జరిగేటప్పుడు చేపట్టవలసిన చర్యలు, ప్రథమ చికిత్స, తక్షణ స్పందన కార్యక్రమాలపై మహిళలకు, అపార్ట్మెంట్ వాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో నరసన్నపేట ఫైర్ ఆఫీసర్ ఎస్. వరహాలు

## రెల్లిగడ్డ సిస్టం పనులకు నిధులు మంజూరు

ఆమదాలవలస, ఏప్రిల్16, మేజర్ న్యూస్

పొందూరు మండలం తాడివలస, పైడి జోగిపేట గ్రామాల వద్ద రెల్లి గడ్డ సిస్టం తాత్కాలిక మరమ్మత్తుల పనులు చేయుటకు రూ.14.40. లక్షలు నిధులు మంజూరు చేసినట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తాత్కాలిక పనులు వెంటనే చేపట్టాలని తెలిపారు. ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ధన్యవాదములు తెలిపారు.

## సమస్యలు తెలుసుకునేందుకు పల్లెనిద్ర ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 16,మేజర్ న్యూస్

సీపన్నాయుడుపేట, ఫాజుల్‌బాగుపేటలను అన్ని విధాలుగా బాగు చేసి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఎమ్మెల్యే గొండు శంకర్ హామీనిచ్చారు. నగరంలోని సీపన్నాయుడుపేటలో పల్లె నిద్రలో భాగంగా ఎమ్మెల్యే గొండు శంకర్ పాజుల్‌బాగ్‌పేట, సీపా నాయుడుపేట ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించి ప్రజలతో మమేకం అయ్యారు. ప్రజల నుంచి పలు వినతులు స్వీకరించారు. రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీనిచ్చారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, స్థానిక తహసీల్దార్, మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మెగా అసెస్మెంట్ క్యాంపును వినియోగించుకోవాలి



కొయ్యూరు ఏప్రిల్ 16మేజర్ న్యూస్: ఈనెల 19వ తేదీన శనివారం చింతపల్లి లో జరిగే మెగా అసెస్మెంట్ క్యాంపు ను దివ్యాంగులు వినియోగించు కోవాలని కొయ్యూరు ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ కోరారు .ఆర్టిఫిషియల్ లిమ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యం దివ్యాంగులకు ఉపకరణాలు, కృత్రిమఅవయవాలు, పునరావాసం, సహాయలలభ్యత కృత్రిమ అవయవాలు ఉపయోగం మంజూరు మొదలగు వాటిపై వారి యొక్క అర్హతను మరియు అవసరాలు పరిశీలించడం కొరకు ఈ నెల19 తేదీ శనివారంచింతపల్లి మండల కేంద్రము వద్ద మెగా అసెస్మెంట్ క్యాంప్ ను ఏర్పాటు చేయుచున్నారని ఆయన తెలిపారు. కావున ఆసక్తి కలిగిన ప్రతి ఒక్క దివ్యాంగులు ఈ యొక్క మెగా సదరం క్యాంపు నకు హాజరు కావాలని కోరారు. హాజరయ్యే వారు వారి యొక్క సదరం సర్టిఫికెట్ లు, ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు తో హాజరు కావాలని ఆయన కోరారు.

# దశాబ్దాల కళ నెరవేర్చిన ఎమ్మెల్యే ఎంజీఆర్

మెలియాపుట్టి. ఏప్రిల్ 16. మేజర్ న్యూస్...

మెలియాపుట్టి మండలం లో గోకర్ణపురం గ్రామంలోని రాధా సాగరం గెడ్డ పై బ్రిడ్జి నిర్మాణం కోసం సుమారు 90 లక్షల రూపాయలు ఉపాధి హామీ నిధులను మంజూరు చేయించిన నందుకు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గోకర్ణపురం పంచాయితీ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ ,గ్రామస్తులు కలిసి బుధవారం పాతపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కు దుస్సాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల ముందు గ్రామానికి విచ్చేసి ఇచ్చిన వాగ్దానాన్ని ,మూడు దశాబ్దాలకు పైగా గ్రామ ప్రజలు చిరకాల వాంఛని నెరవేర్చిన మహానుభావుడు ఎమ్మెల్యే ఎంజీఆర్, అని గోకర్ణ పురం సర్పంచ్ శనాపతి రవికుమార్ అన్నారు.వర్షాకాలంలో వచ్చిన వరదల వలన రాధా సాగరం గెడ్డపై అనేకమంది ఆ వరదల్లో కొట్టుకుపోవడం మరియు కొద్దిమంది మరణించడం జరిగిందని వాపోయారు.మా బాధను సహృదయంతో అర్థం చేసుకున్న మా అందరి ప్రాణదాత ఎమ్మెల్యేఎంజీఆర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి



మండల అధ్యక్షుడు రవి మాస్టర్,మాజీ సర్పంచ్ బమ్మిడి శ్రీనివాస్,నీటి సంఘం అధ్యక్షులు గుంట శంకర రావు,చౌదరి ఈశ్వరరావు మాస్టారు,సాప నాగేశ్వరరావు,కొర్రాయి జోగారావు,మెజ్జాడ వెంకట రావు, లఖిదేశిపురం వాసు,మీనా శంకర్ సాహు తదితరులు పాల్గొన్నారు.

### సిరిమానుచెట్టు నరుకుటకు

## భారీగా తరలివచ్చిన భక్తులు



పద్మనాభం,ఏప్రిల్ 16,మేజర్ న్యూస్ : పద్మనాభం మండలం పాంద్రంగి పంచాయతీ లో మే 12,13, 14 తారీకుల్లో నిర్వహించనున్న శ్రీ జట్లమ్మ తల్లి ఊరు అమ్మవారి పండగకు పూజారి తెలియపరచిన మేరకు బుధవారం నాడు గంధవరం గ్రామంలో తాళ్లచెరువు కల్లాలు రౌతు జగదీష్ పొలంలో సిరుమాను చెట్టును అమ్మవారు కోరడం జరిగినది. బుధవారం వేకువ జాము నుండి పాంద్రంగి పంచాయతీలోని మధుర గ్రామాలను కలుపుకొని సుమారు వెయ్యి మంది బుధవారం ఉదయం 7:30 నుంచి 9. 30 గంటల మధ్యన సిరుమాను చెట్టు నరుకుటకు ఎద్దుల బళ్ళు, కార్లు,మోటార్ బైకులు, నడక ద్వారా గంధవరం గ్రామంలో గల సిరుమాను చెట్టు వద్దకు చేరుకుని పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అనంతరం చెట్టును నరకడం జరిగినది. చెట్టుకున్న కొమ్ములను తీసివేసి ఎద్దుల బండికి కట్టి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భాజా భజంత్రీలు, బాణాసంచ పేల్చుతూ , జై జట్లమ్మ తల్లి అంటూ భక్తులు నినాదాలతో సుమారు 12 కిలోమీటర్ల మేర నడుచుకుంటూ పాంద్రంగి గ్రామంలో అమ్మవారి చెట్టు దగ్గర సిరుమాను చెట్టును దింపి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, ఊరు పండుగ ఉత్సవ కమిటీ,గ్రామ పెద్దలు, నాయకులు, స్థానికులు సమక్షంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది. గంధవరం గ్రామస్తులు కూడా పాల్గొనడం జరిగినది.

## ఉపాధ్యాయుడుసుధీర్ కు గిన్నిస్ బుక్ లో చోటు




రావికమతం ఏప్రిల్ 16 మేజర్ న్యూస్: మండల కేంద్రనికి చెందిన ఉపాధ్యాయుడు గల్లా సుధీర్ కు గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డులో చోటు దక్కింది. విజయవాడకు చెందిన హలల్ మ్యూజిక్ స్కూల్ చెందిన 18 దేశాల విద్యార్థులు గత ఏడాది డిసెంబర్ ఒకటిన ఆన్లైన్ వేదికగా సమగ్రత, సమైక్యతపై ఏడు రకాల సంగీత వాయిద్యాలను కీబోర్డుపై ఒక గంటలో వినిపించడమే కాక ఇన్స్ స్టా గ్రామ్ లో అప్లోడ్ చేశారు . సుమారు 1100 మంది పాల్గొన్న ఈ ఆన్లైన్ సంగీత పోటీ లలో మండలంలో పెదపాచిల పాఠశాలలో పనిచేస్తున్న గల్లా సుధీర్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు . దీనిని గుర్తించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో ఉత్తమ పార్టీస్పషన్ సర్టిఫికెట్ ఇచ్చి గౌరవించింది. దీనిని హలల్ మ్యూజిక్ స్కూల్ ఫౌండర్ అగస్టిన్ దండంగి ఈనెల 14 న సుధీర్ కు విజయవాడలో అందజేశారు. ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లో పేరు నమోదు చేసుకున్న సుదీర్ లో సహచర విద్యార్థులు గ్రామస్తులు ఘనంగా అభినందించారు.

## వైకుంఠగిరి ధర్మకర్త కర్రి సముద్రారెడ్డికి కేం బ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం.

**విశాఖపట్నం, ఏప్రిల్ 16 మేజర్‌న్యూస్**

ప్రతి సంవత్సరం భారతదేశంలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచి విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు ఇచ్చే గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ఆధ్యాత్మిక రంగంలో కాశీపట్నంలో వైకుంటగిరి అనంత వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించిన కర్రీ సముద్రా రెడ్డికి ఈరోజు ఢిల్లీలో ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గాన హై కమిషనర్ లూయిస్ ఓబంగ్ మరియు పాలస్తీనా ఎంబసీ కౌన్సిలర్ మరియు బాలీవుడ్ హీరో రాహుల్ రాయ్ మాట్లాడుతూ ఇలాంటి విశిష్ట అవార్డులు ఇవ్వడం భవిష్యత్తు తరాలకి మరింత స్ఫూర్తినిస్తుందని ఆయా రంగాలలో ఈ దేశానికి సేవలందించడం హర్షనియమని ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి సమాజాభివృద్ధికి తోడ్పడాలని విద్య వైజ్ఞానిక పారిశ్రామిక రంగాలలో యువతని అభివృద్ధి చేసేందుకు వీరందరూ తోడ్పడాలని ముఖ్యంగా సుమారు నాలుగువేల అడుగుల ఎత్తున కొండపైన వైకుంటగిరి లాంటి పెద్ద క్షేత్రాన్ని నిర్మించడం ఈ దేశంలో ఎన్నో ఆధ్యాత్మిక సంస్థలకి ఒక దారి చూపడం అవుతుందని పలువురు వక్తలు కొనియాడారు. అంతేకాకుండా మీరు చాలా క్లిష్టమైనఅరణ్య ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కూడా లేని ప్రాంతాలలో సుమారు 18 కిలోమీటర్లు ఘాట్రోడ్డు నిర్మాణం చేపట్టడం చాలా సాహసోపేతమైన పని అని ఇంత మంచి ప్రజా ప్రయోజన



కార్యక్రమం చేసినటువంటి కర్రి సముద్రారెడ్డి శ్రీ గౌరవ డాక్టరేట్ పురస్కారం అందించడం ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఇచ్చిన పురస్కారంగా భావించాలని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉండే గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ %బ.అ. మీఖశ్రీశ్రీఊన% తోపాటు కొంతమంది ఐఏఎస్లు ఎన్నో యూనివర్సిటీకి సంబంధించిన సీఈవోలు వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఈరోజు ఢిల్లీ సూరజ్ కుండ్ లో జరిగింది

# జిల్లాలో వరుస చోరీల కేసుల పరిష్కారంలో కీలక విజయం.

## రూ.63 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం. ఆరుగురు సభ్యులు గల ముఠా అరెస్టు. - ఎస్పీ తుహిన్ సిన్హా




అనకాపల్లి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా పోలీసులు బుధవారం కోటవురట్ల మండలం, రాజుపేట జంక్షన్ వద్ద వరుసగా ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసారు. మొత్తం 23 కేసులలో దొంగతనమైన 63 తులాల బంగారం, 6.5 తులాల వెండి, రూ.15,000 నగదు మొత్తము సుమారు రూ.63 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో 5 గురు నిందితులను అరెస్ట్ చేసి, ఒక జువెనైల్‌ను జువెనైల్ హెూమ్‌కు తరలించారు. ఈ నిందితులు అనకాపల్లి జిల్లాలోని తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ, రాత్రి వేళ దొంగతనాలకు పాల్పడేవారు. వాటి ఆధారంగా నేరాల చరిత్రతో పాటు ఆధునిక సాంకేతిక పద్ధతులు వినియోగించి నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంలో పోలీసు శాఖ విజయవంతమైందినిందితుల వివరాలు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు. ప్రధాన నిందితుడు పోలమరిశెట్టి దుర్గాప్రసాద్ (24), రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలంబీశెట్టి లోకేష్ (23) రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలంయల్లపు భూపతి (20) రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలం. మడుతూరి సూర్య (21) రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలందొడ్డి ఆదిబాబు (38) మునగపాక మండలం. ఒక జువనైల్ రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలం.ప్రధాన నిందితుడు పోలమరశెట్టి దుర్గాప్రసాద్, చిన్ననాటి నుంచి తండ్రి మృతి కారణంగా జులాయిగా తిరుగుతూ, చెడు వ్యసనాలకు బానిసై, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి చర్యలకు లోనై తన స్నేహితులతో కలసి ఈ చోరీలకు పాల్పడ్డాడు. దొంగలించిన బంగారాన్ని మునగపాక మండలంకు చెందిన దొడ్డి ఆదిబాబుకు అప్పగించినట్టు విచారణలో వెల్లడైంది. సదరు దొడ్డి ఆదిబాబు పై ఇప్పటికే 9 మోటార్ సైకిల్ దొంగతనాల కేసులు ఉన్నట్లు గుర్తించబడిందని చెప్పారు. అలాగే కోటవురట్ల %-% 6, నర్సీపట్నం రూరల్ %-% 3, మాకవరపాలెం %-% 3, కశింకోట %-% 3, రోలుగుంట %-% 2, బుచ్చెయ్యపేట %-% 2, యలమంచిలి రూరల్ %-% 2, యలమంచిలి టౌన్ %-% 1, నాతవరం %-% 1, మొత్తం 23 చోరీ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఈ కేసును జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా దిశానిర్దేశనలో అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన రావు పర్యవేక్షణలో సెంట్రల్ క్రైం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో క్లూస్ టీం, ఐటీ కోర్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఛేదించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కేసు దర్యాప్తులో విశేష ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ మీడియా సమావేశంలో నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె.అప్పలనాయుడు, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రామకృష్ణా, కోటవురట్ల ఎస్సై ఎస్.రమేష్, సిసిఎస్ ఎస్సై పి.రమేష్ ఇతర అధికారులు, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు

# గర్భిణీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు

## డా.జగన్,డా.రఘు



సాలూరు,ఏప్రిల్16, మేజర్ న్యూస్ : గిరిశిఖర గ్రామ గర్భిణీల వసతి గృహాన్ని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు,డాక్టర్ పిఎల్.రఘుకుమార్ లు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.విధుల్లో ఉన్న సిబ్బంది,హాజరు నమోదు పరిశీలించారు. ప్రస్తుతం వసతి గృహ కేంద్రంలో ఉన్న గర్భిణీలు, ఏ ఏ ప్రాంతాలనుండి అడ్మిట్ అయ్యారు వివరాలపై ఆరా తీసి వారి ఆరోగ్య స్థితి వివరాలు ఎంసిపి కార్డుల్లో పరిశీలించారు.గర్భిణీలతో మాట్లాడి అక్కడ అందుతున్న సేవలు,పౌష్టికాహారం,మౌలిక సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు ప్రతీ రోజూ ఐరన్,కాల్షియం మాత్రలు వేయించాలన్నారు.త్రాగు నీరు స్వచ్ఛత పరీక్షలు నిర్వహించాలని అక్కడ సిబ్బందికి,యాజమాన్యానికి సూచించారు.టాయిలెట్ల నిర్వహణ,పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.గర్భిణీల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఏ సమస్య తలెత్తినా వెంటనే పట్టణంలో ఉన్న ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకె ళ్లాలని ఆదేశించారు.వాహనం పనితీరుపై ఆరా తీసి పరిశీలించారు.వసతి గృహ వైద్య సిబ్బంది అటు పిహెచ్సీ,క్షేత్ర స్థాయి సిబ్బంది,ఇటు ప్రాంతీయ,పట్టణ ఆసుపత్రి సిబ్బందితో సమన్వయంతో ఉంటూ ప్రసవానంతరం వరకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలన్నారు.

# ఉపాధి లెక్కలు తేల్చేది ఎప్పుడు.?

## -మూడు కోట్ల ఉపాధి అవినీతిపై రీ ఎంక్వయిరీ కి ఆదేశించిన డుమా పిడి

## -ఉపాధి సిబ్బంది గుండెల్లో గుబులు

సంతబొమ్మాలి, ఏప్రిల్ 16,మేజర్ న్యూస్ :

ఉపాధి హామీ సిబ్బంది గుండెల్లో గుబులు రేపుతుంది. మూడు కోట్ల రూపాయలు ఉపాధి పనులపై డుమా పిడి సుధాకర్ రీ ఎంక్వైరీ కి ఆదేశించడంతో లెక్కలు తేల్చే పనిలో ఆ శాఖ ఉన్నతాధికారులు నిమగ్నమై ఉన్నారు. వివరాల్లోకి వెళితే మండలంలో 2023 -24 ఆర్థిక సంవత్సరంలో మండలంలో 34 పంచాయతీల్లో చేపట్టిన 26 కోట్ల 22 లక్షల 19,983 రూపాయల ఉపాధి నిధులపై గత నెల 15వ తేదీ నుండి 28వ తేదీ వరకు సోషల్ బృందాలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల రిపోర్టును గత నెల 29వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డుమా పిడి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన సోషల్ ఆడిట్ ప్రజా వేదిక లో పంచాయతీల వారీగా జరిగిన అవినీతిని సోషల్ ఆడిట్ బృందాలు బహిర్గతం చేశాయి. మండలంలో నాలుగు కోట్ల 33 లక్షలు అవినీతి జరిగినట్లు సోషల్ ఆర్డర్ బృందాలు గుర్తించాయి. సంతబొమ్మాలి, మేఘవరం పంచాయతీలకు సంబంధించి 57 లక్షల రూపాయల మస్టర్లు మాయమయ్యావని గుర్తించడంతో పీడీ సుధాకర్ పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించిన ఇంతవరకు పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు చేయలేదు. అలాగే ఉపాధి సిబ్బంది నుంచి పది లక్షల 96 వేల రూపాయలు రికవరీకి ఆదేశించగా, ఒక లక్ష ?7,000 జరిమానా పీడీ విధించారు. ముఖ్యంగా కొలతల్లో వ్యత్యాసం ఎక్కువగా ఉండటం తో దుర్వినియోగం అయిన మూడు కోట్ల ఉపాధిహామీ నిధులపై డుమా ఏపీడి పి.శైలజ ఆధ్వర్యంలో రి ఎంక్వైరీ కి పిడి ఆదేశించారు. దీనిలో ఉపాధి సిబ్బంది గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.లక్షల రూపాయలు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు బహిరంగ వినిపిస్తున్నాయి. మొత్తం చెరువు విస్తీర్ణం కంటే పనిచేసిన విస్తీర్ణం ఎక్కువగా టెక్నికల్ అసిస్టెంట్లు నమోదు చేయడంతో కొలతల్లో భారీగా వ్యత్యాసం ఉండడంతో లక్షల రూపాయలు ఉపాధి నిధులు ప్రక్కదోవ పట్టాయి. నమోదు చేసిన కొలతల ప్రకారం స్థలమే లేకపోతే మెజర్మెంట్ ఏ విధంగా చేసి బిల్లులు చెల్లించారో లెక్కలు తేల్చే పనిలో ఉన్నతాధికారులు ఉన్నారు. అయితే డుమా పిడి రీ ఎంక్వయిరీ కి ఆదేశించి సుమారు 20 రోజులు కావస్తున్న ఇంకా అటువైపు అడుగులు పడలేదు. లెక్కలు తేల్చుతారో... తుస్సుమనిపిస్తారో రీ ఎంక్వయిరీ లో తేలనున్నది.

# కైలాసపట్నం ప్రమాద బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేసిన హెూం మంత్రి అనిత



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్: కోటఉరట్ల మండలంలోని కైలాసపట్నం గ్రామంలో జరిగిన దురదృష్టకర ప్రమాదంలో మృతులైన వారి కుటుంబాలను హెూం మంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు.మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ధైర్యానిచ్చారు.ఈ సందర్భంగా ఆమె బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సాయం అందజేశారు. కైలాసపట్నం గ్రామానికి చెందినపురంపాప, జీ.గోవిందు, జీ.వేణుబాబు, చౌడివాడ గ్రామానికి చెందిన యస్.బాబురావు, రాజుపేట గ్రామానికి చెందిన దాడి రామలక్ష్మి కుటుంబ సభ్యులకు రూ.15 లక్షల చొప్పున చెక్కులను మంత్రి అనిత అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ఈ ఘటన అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సీఎం, డిప్యూటీ సీఎం స్పందించి, అధికారులను, ప్రజాప్రతినిధులను తక్షణమే సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారని ఆమె తెలిపారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం అందించామని అన్నారు.ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, మృతుల కుటుంబాల సంరక్షణ బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుందన్నారు. మహేష్, బాలసాయి అనే పిల్లల విద్యా భవిష్యత్తును కూడా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. క్షతగాత్రులకు కూడా చెక్కులు అందజేస్తామని మంత్రి అనిత పేర్కొన్నారు.

# నూకాంబిక ఆలయ హుండీ లెక్కింపు.



అనకాపల్లి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్: స్థానిక నూకాంబిక అమ్మవారికి భక్తులు హుండి ద్వారా తే 15-3-2025 ది నుండి నుండి 16-04-2025 ది వరకు మొత్తం 32 రోజులలో సమర్పించిన ముడుపులు, మొక్కు బడులను బుధవారం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానము ఉత్సవ మండ పములో హుండీ లెక్కింపు నిర్వహించారు. సదరు లెక్కింపులో నగదుగా రూ 41.51.973 /- లు, బంగారం 15 గ్రాముల 500, మిల్లీ గ్రాములు, వెండి 700 గ్రాములు వచ్చినది. సదరు హుండీ లెక్కింపులో ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ సహాయ కమీషనరు %ꢀ% కార్యనిర్వహణాధికారి వెంపలి రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీని వాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి,ఎర్రవరపు లక్ష్మి, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వసంత కుమార్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, పర్యవేక్షణలో లెక్కింపు జరిగినది. సదరు హుండీల లెక్కింపునకు దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసులు, భక్తులు పాల్గొన్నారు.

# ఏఎంఏఎల్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన.



అనకాపల్లి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్: స్థానిక ఏఎంఏఎల్ కాలేజీలో బుధవారం ప్రిన్సిపాల్ గల్లా జయబాబు ఆధ్వర్యంలో అనకాపల్లి ట్రాఫిక్ సీఐ ఎం.వెంకటనారాయణ విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిభందనలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్ కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.